RNI NO .TGTEL/25/A4366

వరంగల్ కాకతీయ కట్టడాలపై కేంద్రం ప్రత్యేక దృష్టి అవసరం: ఎంపీ డా. కడియం కావ్య



3 లో

# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు  జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో
పని చేయుటకు నియోజకవర్గాలవారీగా
విలేకరులు కావలెను వాట్సాప్ నెం:
9959812941-9949356387

PUBLISHED: TELANGANA   సంపుటి : 01   సంచిక :59   మంగళవారం 03 ఫిబ్రవరి 2026   ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్   పేజీలు: 08   వెల :05/-

### బీ ఫామ్ కోసం పెట్రోల్ పోసుకున్న కాంగ్రెస్ కార్యకర్త




2 లో

### మోమోస్ పిచ్చి.. ఫ్రీ గా వస్తాయని రూ.85 లక్షల విలువైన నగలిచ్చేశాడు



2 లో

### బలోచిస్తాన్ లిబరేషన్ ఆర్మీలో మహిళా సూసైడ్ బాంబర్లు..




2 లో

### కౌన్సిలర్ అభ్యర్థి బంపర్ ఆఫర్..!




2 లో

### హైదరాబాద్‌లో ఆందోళనకరంగా గాలి నాణ్యత.. AQI 318గా నమోదు




### జమ్ము కశ్మీర్లో భూకంపం



2 లో

### రష్యా డ్రోన్ దాడులు.. 15 మంది మృతి



2 లో

# సజ్జనార్ ట్వీట్‌కు హరీశ్ రావు కౌంటర్.. అసలేం జరిగిందంటే?

న్యూస్ డెస్క్, 02 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): తెలంగాణలో వి.సి సజ్జనార్ పరిచయం అక్కర్లేని పేరు. రాష్ట్ర కేడర్‌లో సీనియర్ ఐపీఎస్ అధికారిగా అనేక కీలక బాధ్యతలను నిర్వర్తించిన ఆయన ప్రజల మనసులలో తనకంటూ ఓ స్థానాన్ని సంపాదించుకున్నారు. గతంలో మహిళలపై జరిగిన అఘాయిత్యాలకు సంబంధించిన కేసులో జరిగిన ఎన్ కౌంటర్లు ఆయన్ను ప్రజల హృదయాల్లో హీరోను చేశాయి. అంతటి పేరు సంపాదించుకున్న సజ్జనార్ ఇటీవల కాలంలో వివాదాల్లో చిక్కుకుంటున్నారనే ప్రచారం జోరుగా వినిపిస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్ సిటీ సీపీగా, రాష్ట్ర రాజకీయాలను షేక్ చేస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తుకు సంబంధించిన సిట్‌కు చీఫ్‌గా ఆయన వ్యవహరిస్తున్నారు. అయితే తాజాగా సజ్జనార్‌పై బీఆర్ఎస్ నేతలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. పార్టీ శ్రేణులతో పాటు మాజీ మంత్రి హరీశ్ రావు సైతం సజ్జనార్ తీరును తప్పుబడుతున్నారు. ఈ సీనియర్ ఐపీఎస్ పై ఇంతలా ఆగ్రహం వ్యక్తం చేయడానికి తాజాగా ఆయన చేసిన ఓ ట్వీట్ కారణంగా మారింది.

చిచ్చు పెట్టిన కేసీఆర్ విచారణ: ఫోన్ ట్యాపింగ్ కేసులో నిన్న మాజీ సీఎం కేసీఆర్ ను సిట్ విచారించిన సంగతి తెలిసిందే. ఈ




2 లో

విచారణ ముగిసిన అనంతరం సిట్‌కు చీఫ్‌గా ఉన్న సజ్జనార్ తన వ్యక్తిగత ఎక్స్ ఖాతా నుంచి ఓ పోస్టు చేశారు. 'అక్రమ ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన కేసులో గజ్వేల్ ఎమ్మెల్యే, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావును సిట్ ప్రశ్నించడం పూర్తయింది' అని పోస్టులో పేర్కొన్నారు. ఈ పోస్టు ఇప్పుడు కాంట్రవర్సీగా మారింది. సజ్జనార్ చేసిన ట్వీట్‌లో కేసీఆర్‌ను 'గారు' అని సంబోధించలేదని అలాగే ప్రతిపక్ష నేత అనే ఆయన హోదాని విస్మరించడం పట్ల బీఆర్ఎస్ శ్రేణులు మండిపడుతున్నాయి.

# లోక్‌సభలో రాహుల్ గాంధీ వ్యాఖ్యల దుమారం..

### రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర అభ్యంతరం



2 లో

న్యూస్ డెస్క్, 02 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం చోటు చేసుకుంది. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఒక ప్రచురితమైన మ్యాగజైన్ కథనంలోని అంశాలతో కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. దీంతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రాహుల్ గాంధీ తీరును తీవ్రంగా తప్పుబట్టారు. సభలో లేని వ్యక్తుల గురించి–ధృవీకరించని పత్రికా కథనాలను ఆధారం చేసుకుని మాట్లాడటం సభా నిబంధనలకు విరుద్ధమని రాజ్‌నాథ్ సింగ్ అభ్యంతరం వ్యక్తం చేశారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ అనుమానితుడా? నిందితుడా?



- సిట్ విచారణలో కేసీఆర్ కీలక ప్రశ్నలు
- వాంగ్మూలాల ఆధారంగా చార్జిషీట్ కసరత్తు
- బీఆర్ఎస్ కీలక నేతల స్టేట్‌మెంట్లు కీలకం
- అనుమానితుడా? నిందితుడా? కేసీఆర్ స్థితిపై ఉత్కంఠ
- సూత్రధారులు-పాత్రధారుల గుర్తింపు దిశగా దర్యాప్తు
- అరెస్టుల ప్రచారం.. రాజకీయ వర్గాల్లో టెన్షన్
- కవిత దంపతుల విచారణపై ఊహాగానాలు
- వారంలో సంచలన పరిణామాల అంచనాలు

**న్యూస్ డెస్క్, 02 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్)**

గత రెండు వారాలుగా తెలంగాణ రాజకీయం అంతా ఫోన్ ట్యాపింగ్ చుట్టే తిరుగుతోంది. సంచలనంగా మారిన ఈ కేసు దర్యాప్తులో సిట్ వేగం పెంచింది. ఇప్పటికే బీఆర్ఎస్‌లో కీలక నేతలను విచారించిన దర్యాప్తు అధికారులు నిన్న గూలాబీ బాస్ కేసీఆర్?ను దాదాపు నాలుగున్నర గంటల పాటు ప్రశ్నించి స్టేట్ మెంట్ రికార్డు చేశారు. కేసీఆర్ విచారణ పూర్తి కావడంతో ఈ కేసులో తదుపరి పరిణామాలు ఎలా ఉండబోతున్నాయనే చర్చ జరుగుతోంది. అయితే ఇప్పటి వరకు ప్రశ్నించి నమోదు చేసిన వాంగ్మూలాల ఆధారంగా సిట్ త్వరోలనే ఈ కేసులో చార్జిషీట్ దాఖలు చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో కీలక ఆధారాలు సేకరించిన సిట్ కేసీఆర్ ను ఏమని పేర్కొనబోతోంది అనేది ఆసక్తి రేపుతోంది. కేసీఆర్ అనుమనితుడా? లేక నిందితుడా ఏం జరగబోతోంది అనేది ఆసక్తిగా మారింది.

మిగతా 2 లో


# రైతు గాథ

### శీర్షిక



5 లో


### కోడలి అక్రమ సంబంధంపై నిలదీసినందుకు మామ దారుణ హత్య



2 లో

న్యూస్ డెస్క్, 02 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): కోడలి అక్రమ సంబంధంపై నిలదీసినందుకు మామ దారుణ హత్యకు గురయ్యాడు. ఈ షాకింగ్ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఆ వీడియోలో ఒంటిమీద మంటలతో తనను కాపాడాలని రోడ్డుపై వెళ్తున్న వారిని బాధితుడు బ్రతిమిలాడటం స్పష్టంగా కనిపించింది. ఈ దారుణ సంఘటన తమిళనాడులోని కడలూరు జిల్లా పన్రుటి సమీపంలో చోటు చేసుకుంది.

# సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి చుక్కెదురు




న్యూస్ డెస్క్, 02 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): తెలంగాణ హైకోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ.. సుప్రీంకోర్టును ఆశ్రయించిన రాష్ట్ర ప్రభుత్వానికి చుక్కెదురు అయింది. సోషల్ మీడియా వేదికగా చేస్తున్న రాజకీయ పోస్టులపై వివిధ ప్రాంతాల్లో నమోదైన కేసుల వ్యవహారంలో.. పోలీసుల తీరును గతంలో తెలంగాణ హైకోర్టు తప్పుబట్టింది. రాజకీయ విమర్శలు చేసినంత మాత్రాన క్రిమినల్ కేసులు పెట్టడానికి వీల్లేదంటూ హైకోర్టు గతంలో వెలువరించింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో దాఖలు చేసిన అప్పీలును ధర్మాసనం సోమవారం తిరస్కరించింది. ఈ పరిణామం రాష్ట్ర ప్రభుత్వానికి పెద్ద ఎదురుదెబ్బ గా మారింది. సంబంధం లేని వ్యక్తులు ఇచ్చే ఫిర్యాదుల ఆధారంగా రాజకీయ ప్రత్యర్థులపై కేసులు నమోదు చేసే ధోరణికి చెక్ పెడుతూ ఉన్నత న్యాయస్థానం కీలక నిర్ణయం తీసుకుంది.

హైకోర్టు మార్గదర్శకాలకు సుప్రీం గ్రీన్ సిగ్నల్

సోషల్ మీడియాలో రాజకీయ నాయకులను విమర్శిస్తే ఐపీసీ/బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయకూడదని, దీనికి సంబంధించి పకడ్బందీ మార్గదర్శకాలు పాటించాలని హైకోర్టు స్పష్టం చేసింది. బాధితులతో సంబంధం లేని థర్డ్ పార్టీ వ్యక్తులు ఇచ్చే ఫిర్యాదులపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడం చట్టవిరుద్ధమని పేర్కొంది. వాక్ స్వాతంత్ర్యాన్ని కాపాడాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని, కేవలం విమర్శలకే అరెస్టులకు పాల్పడటం సరికాదని న్యాయస్థానం స్పష్టం చేసింది. హైకోర్టు జారీ చేసిన ఈ మార్గదర్శకాలపై స్టే ఇచ్చేందుకు సుప్రీం కోర్టు నిరాకరించడంతో, ఇకపై సోషల్ మీడియా పోస్టుల విషయంలో పోలీసులు ఆచితూచి వ్యవహరించక తప్పని పరిస్థితి నెలకొంది.

# వైద్యుల నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి

న్యూస్ డెస్క్, 02 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): పాల్వంచ పట్టణంలో వైద్య నిర్లక్ష్య ఆరోపణలు మరోసారి కలకలం రేపాయి. కేటీపీఎస్‌లో ఉద్యోగిగా పనిచేస్తున్న అనపర్తి నాగేశ్వరరావు చికిత్స పొందుతూ మెరుగైన వైద్యం కోసం ఖమ్మం వెళుతుండగా మార్గమధ్యలో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాళ్లకు బొబ్బలు వచ్చాయని చికిత్స కోసం వచ్చిన నాగేశ్వరరావుకు అవసరానికి మించి యాంటిబయాటిక్స్ (హై డోస్) ఇచ్చారని బంధువులు ఆరోపిస్తున్నారు. సరైన వైద్య పరీక్షలు లేకుండా మందులు ఇచ్చారని, అసలు పేషెంట్‌కు ఏ ట్రీట్మెంట్ ఇచ్చారో కూడా చెప్పలేని పరిస్థితి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**డాక్టర్ అర్హతల పై అనుమానాలు..**

సదరు డాక్టర్ తనను ఎంఎస్ సర్జన్గా పేర్కొంటూ బోర్డు ఏర్పాటు చేసుకొని, జనరల్ ట్రీట్మెంట్ చేయడం ఏమిటని బంధువులు ప్రశ్నిస్తున్నారు. ఈయన డాక్టర్ కంటే యాక్టర్‌లా ప్రవర్తిస్తున్నారు. అంటూ స్థానికులు విమర్శలు చేస్తున్నారు. వైద్య వృత్తి కంటే ఎక్కువ సమయం



2 లో

ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్ రీల్స్ తయారీలోనే గడుపుతారని, వైద్యం పై కంటే డబ్బులపైనే ఎక్కువ దృష్టి పెడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**వరుస ఘటనలు... పెరుగుతున్న అనుమానాలు...** ఈ ఒక్క ఘటనతోనే కాదు, గతంలోనూ పలువురు ఈ ఆసుపత్రి చికిత్స పై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. మెడికల్ డిస్ట్రిబ్యూటర్లతో సన్నిహిత సంబంధాలు పెట్టుకొని ఒక మెడికల్ మాఫియా నడుపుతున్నారనే ఆరోపణలు కూడా ప్రజల నుంచి వస్తున్నాయి.

## బలోచిస్తాన్ లిబరేషన్ ఆర్మీలో మహిళా సూసైడ్ బాంబర్లు..




న్యూస్ డెస్క్, 02 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): కిస్థాన్‌లోని బలోచిస్తాన్‌లో ఇటీవల తిరుగుబాటు దళాలు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఘర్షణల్లో తీవ్ర రక్తపాతం చోటుచేసుకున్నది. ఇరు వైపుల భారీ సంఖ్యలో ప్రాణ నష్టం జరిగింది. అయితే నిషేధిత బలోచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ తాజాగా మహిళా ఫిదాయిన్‌ల ఫోటోలను రిలీజ్ చేసింది. తమ దళానికి చెందిన ఇద్దరు మహిళా సూసైబ్ బాంబర్లు భారీ దాడుల్లో పాల్గొన్నట్లు బీఎల్‌ఏ పేర్కొన్నది. ఆ ఇద్దరిలో ఒకరి పేరు హవా బలోచ్. ఆమె తండ్రి కూడా బీఎల్‌ఏ ఫైటర్. 2021లో పాకిస్థాన్ భద్రతా దళాల చేతిలో అతను హతమయ్యాడు. ఇక మరో ఫైటర్‌ను అసిఫా మెంగాల్‌గా గుర్తించారు. 2002లో ఆమె పుట్టింది. ఇటీవల నుషిక్‌లోని ఐఎస్ఐ క్యాంపుపై జరిగిన సూసైడ్ దాడిలో ఆమె పాల్గొన్నట్లు బలోచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ తెలిపింది.

జెన్ జెడ్ కేటగిరీకి చెందిన మహిళలుగా వారిని గుర్తిస్తున్నారు. ఆ ఇద్దరూ మంచి విద్యావంతులే. తిరుగుబాటు దళంలో చేరడానికి ముందు ఆ ఇద్దరూ ఉన్నత విద్యను అభ్యసించారు. కానీ ఎన్నో ఏళ్లుగా సాగుతున్న బలోచ్ వేర్పాటువాద ఉద్యమంలో యువత, చదువుకున్న అమ్మాయిలు కూడా పాలుపంచుకుంటున్నారు. పాకిస్థాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఎల్‌ఏ దళాలు పోరాటం చేస్తున్నాయి. పాక్ ఆర్మీపై దాడి చేసిన ఇద్దరు మహిళా బాంబర్ల ఫోటోలను రిలీజ్ చేస్తున్నట్లు బీఎల్‌ఏ అధికారికంగా ప్రకటించింది. పాకిస్థాన్ భద్రతా బలగాలను టార్గెట్ చేసేందుకు హిరాఫ్(బ్లాక్ స్టార్మ్) ఆపరేషన్ చేపట్టినట్లు బీఎల్‌ఏ చెప్పింది.

# కౌన్సిలర్ అభ్యర్థి బంపర్ ఆఫర్..!

న్యూస్ డెస్క్, 02 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): ఎక్కడైనా రాష్ట్రంలో అధికారం కోసం పరితపించే పార్టీలు తమ మేనిఫెస్టోలో ప్రజలను ఆకర్షించేందుకు ఎన్నో రకాల హామీలను ఇవ్వడం మనం చూసే ఉంటాం. కానీ ఒకసారి కౌన్సిలర్ గా గెలిచి తిరిగి పోటీలో నిలిచిన అభ్యర్థి తాను గెలిస్తే ఏ రకమైన హామీలు నెరవేరుస్తానో అంటూ విడుదల చేసిన ఒక కరపత్రం ఇప్పుడు సంగారెడ్డిలో హాట్ టాపిక్ గా మారింది. వివరాల్లోకి వెళితే సంగారెడ్డి పట్టణం 16వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ నుంచి కౌన్సిలర్ అభ్యర్థిగా కొత్తపల్లి నాని అనే యువకుడు పోటీలో నిలిచాడు.

అయితే తనను ఎన్నికల్లో గెలిపిస్తే ఆ వార్డులో ఎవరి ఇంట అయినా ఆడపిల్ల పెళ్లి జరిగితే ఆ పెళ్లి ఖర్చుల కోసం రూ.25 వేలు ఇస్తానని హామీ ఇస్తూ కరపత్రాన్ని విడుదల చేశారు. దీంతో పాటు అదే వార్డులో ఎవరి ఇంటైనా ఆడబిడ్డ పుడితే వారికి రూ. 16 వేలు, ఏదైనా కారణాల చేత ఎవరైనా మరణిస్తే అక్కడ అంత్యక్రియల ఖర్చుల కోసం రూ.10 వేలు, అలాగే పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకొని రాని వారికి ప్రతి నెల రూ. 1000 అందజేస్తానని బహిరంగంగా హామీ ఇచ్చాడు. ఇప్పుడు పట్టణంలో ఈ కరపత్రం చూసిన స్థానికులు ఆ హామీలు అమలు పై తీవ్రంగా చర్చించుకుంటున్నారు.

## హైదరాబాద్‌లో ఆందోళనకరంగా గాలి నాణ్యత.. AQI 318గా నమోదు

న్యూస్ డెస్క్, 02 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): నిన్న మొన్నటి వరకు దేశ రాజధాని ఢిల్లీని అతలాకుతలం చేసిన వాయు కాలుష్యం ప్రస్తుతం ఇతర నగరాల పై ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా తెలంగాణ రాజధాని అయిన హైదరాబాద్ నగరంలో గాలి నాణ్యత ప్రమాదకర స్థాయికి పడిపోతోంది. ఫిబ్రవరి 2 సోమవారం తెల్లవారుజామున సోమాజిగూడలోని టీచర్స్ కాలనీ ప్రాంతంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (AQI) ఏకంగా 318గా నమోదైంది. సాధారణంగా డబుల్ డిజిట్‌లో ఉండాల్సిన కాలుష్య స్థాయిలు, చలికాలం ప్రభావంతో దట్టమైన పొగమంచు, వాహనాల ఉద్గారాలు తోడవ్వడంతో 'అత్యంత ప్రమాదకర' స్థాయికి చేరుకున్నాయి.

ముఖ్యంగా తెల్లవారుజామున 6 నుండి 7 గంటల సమయంలో కాలుష్య తీవ్రత ఎక్కువగా కనిపిస్తుంది. దీంతో నగర ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నగరంలో వేగంగా పెరుగుతున్న వాయు కాలుష్యం దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా శ్వాసకోశ ఇబ్బందులు, సైనసైటిస్, ఆస్తమా ఉన్నవారు బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా ఎన్95 మాస్కులు ధరించాలని హెచ్చరిస్తున్నారు.

# జమ్ము కశ్మీర్లో భూకంపం

న్యూస్ డెస్క్, 02 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): సోమవారం ఉదయం జమ్ము కశ్మీర్‌లో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 4.8 మాగ్నిట్యూడ్‌గా నమోదైంది. ఫిబ్రవరి 2 ఉదయం సుమారు 5:35 గంటలకు శ్రీనగర్‌కు దక్షిణ--పశ్చిమంగా 10 నుంచి 20 కిలోమీటర్ల దూరంలో, బద్గాం జిల్లా సోయిబుగ్ సమీపంలో ఈ భూకంప కేంద్రం నమోదైనట్టు సమాచారం. ఉంది. శ్రీనగర్, చారార్-ఇ-శరీఫ్, పుల్వామా, షోపియాన్, బారాముల్లా తదితర ప్రాంతాల్లో భూమి కంపించడంతో ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. మళ్ళీ ప్రకంపనలు వస్తాయేమో అనే భయంతో ప్రజలు రోడ్ల మీదనే ఉండిపోయారు. అయితే ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం లేదు. భూకంపాలకు అవకాశం ఎక్కువగా ఉన్న ప్రాంతం కావడంతో కశ్మీర్ ప్రజలు ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# రష్యా డ్రోన్ దాడులు.. 15 మంది మృతి

న్యూస్ డెస్క్, 02 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): ఉక్రెయిన్‌పై రష్యా మరోసారి భీకర దాడులు జరిపింది. తాజాగా నిప్రో నగరంపై రష్యా డ్రోన్ దాడులకు తెగబడింది. గనుల్లో పని చేసి ఇంటికి వెళ్తున్న కార్మికుల బస్సుపై ఈ దాడి జరిగింది. ఈ ఘటనలో బస్సులో ఉన్న 15 మంది గని కార్మికులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ బస్సు తమ సంస్థకు చెందినదేనని ఉక్రెయిన్‌లోని అతిపెద్ద విద్యుత్ ఉత్పత్తి సంస్థ డీటీఈకే వెల్లడించింది. నిప్రోపెట్రోవ్స్క్ ప్రాంతంలోని డీటీఈకే గనులపై రష్యా ఉద్దేశపూర్వకంగా దాడి చేసిందని ఉక్రెయిన ఆరోపించింది.

అయితే తీవ్రమైన చలి కారణంగా దాడులను తాత్కాలికంగా ఆపుతామని రష్యా అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రకటించిన కొద్ది రోజులకే ఈ దాడి జరగడం గమనార్హం. మరోవైపు అమెరికా, ఉక్రెయిన్, రష్యాల మధ్య మరో విడత త్రైపాక్షిక చర్చలు జరగనున్నాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ తెలిపారు. ఫిబ్రవరి 4, 5 తేదీల్లో అబుదాబిలో ఈ సమావేశాలు జరగనున్నట్టు సమాచారం.

# వైద్యుల నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి

. ఆసుపత్రి పేరుతో కోట్ల రూపాయలు సంపాదించి రిసార్టులు కూడా నడుపుతున్నారన్న ప్రచారం పాల్వంచలో చర్చనీయాంశంగా మారింది.

ప్రజల్లో తీవ్ర ఆగ్రహం..

ఇటీవలే విజయ నర్సింగ్ హోమ్‌లో డాక్టర్ నిర్లక్ష్యం కారణంగా పసిబిడ్డ మృతి చెందిన ఘటన ప్రజలు మరవకముందే, ఈ ఘటన జరగడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాల్వంచలో జరుగుతున్న వరుస వైద్యఘటనలు ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి.

ఆసుపత్రి ఎదుట ఆందోళన..

విజయసాయి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి డాక్టర్ కిరణ్ కుమార్ హై డోస్ మందులు ఇవ్వడమే నాగేశ్వరరావు మృతికి కారణమని బంధువులు ఆరోపిస్తూ ఆసుపత్రి ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నించారు. అయితే డాక్టర్ నుంచి ఎలాంటి స్పష్టమైన వివరణ రాకపోవడంతో బంధువులు రాత్రి 11 గంటల వరకు పోలీసులతో కలిసి ఆసుపత్రి ఎదుటే వేచిచూశారు. సమగ్ర విచారణ కోరుతున్న బాధితులు ఈ ఘటన పై స్వతంత్ర విచారణ జరిపించి, బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలని బంధువులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. పాల్వంచలో ప్రైవేట్ ఆసుపత్రుల పనితీరు పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

# సజ్జనార్ ట్వీట్‌కు హరీశ్ రావు కౌంటర్.. అసలేం జరిగిందంటే?

మొదటి పేజీ తరువాయి

అక్రమమని మీరెలా నిర్ణయిస్తారు: హరీశ్ రావు

సజ్జనార్ తన పోస్టులో 'అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసు' అని పేర్కొనడంపై మాజీ మంత్రి హరీశ్ రావు సీరియస్ అయ్యారు. ఫోన్ ట్యాపింగ్ చట్టబద్ధమా కాదా అనేది విచారణ పూర్తయి కోర్టులు నిర్ణయించక ముందే మీరెలా నిర్ణయిస్తారని మండిపడ్డారు. ఆల్ ఇండియా సర్వీసెస్ కండక్ట్ రూల్స్ కు విరుద్ధంగా సజ్జనార్ వ్యవహరిస్తున్నారని ఈ కేసు విషయంలో సిట్ చీఫ్ ముందే ఒక అభిప్రాయాన్ని ఏర్పరుచుకున్నట్లు కనిపిస్తోందని ధ్వజమెత్తారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా హరీశ్ రావు ఓ పోస్టు చేశారు. విచారణ దశలోనే ఏ చర్యనైనా అక్రమమని తేల్చే అధికారం సిట్?కు లేదని భారత టెలిగ్రాఫ్ చట్టం, సుప్రీంకోర్టు నిర్దేశించిన మార్గదర్శకాల ఆధారంగా మాత్రమే ఏ ఫోన్ ఇంటర్ సెప్షన్ చట్టబద్ధమా లేదా అక్రమమా అనేది నిర్ణయించాల్సి ఉంటుందన్నారు. రాజకీయంగా సున్నితమైన అంశంలో విచారణ పూర్తి కాకముందే మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుడికి సంబంధించి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం రాజకీయ ప్రేరణ లేదా పక్షపాత దర్యాప్తు జరుగుతోందనే అనుమానాలకు తావిస్తోందన్నారు. విచారణ పూర్తి కాకముందే దోషి అన్న భావన కలిగించే భాష వాడితే అది ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరుస్తుంది, న్యాయ పాలనపై విశ్వాసాన్ని దెబ్బతీస్తుందన్నారు. అధికారిక పోలీసు ప్రకటనలు రాజకీయ కథనాలకు వేదిక కావద్దని ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేయడానికి ఉపయోగించకూడదన్నారు. సిట్ చీఫ్‌గా వ్యవహరిస్తున్న సజ్జనార్ కేసీఆర్ ను ప్రతిపక్ష నేతగా ఎందుకు గుర్తించడానికి ఎందుకు ముందుకు రావడం లేదో తెలంగాణ ప్రజలు అడుగుతున్నారని ప్రశ్నించారు.

వరుస వివాదాలు: గతంలో ఎక్కడ పని చేసినా తనదైన మార్క్ చూపిన సజ్జనార్ అంతే స్థాయిలో ప్రజల చేత జేజేలు పలికించుకున్నారు. అయితే ఇటీవల ఆయనపై వస్తున్న వరుస విమర్శలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి. మొన్నటికి మొన్న ఓ ప్రముఖ న్యూస్ చానల్ జర్నలిస్టుల అరెస్టుల విషయంలో ఆయన మాట్లాడిన మాటలు చర్చనీయాశంగా మారాయి. ఆ సమయంలో సజ్జనార్ వ్యాఖ్యలను పలువురు జర్నలిస్టులు, రాజకీయ నేతలు ఆక్షేపించారు. ఈ వ్యవహారం ముగిసిపోగా తాజాగా ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ విషయంలో ఆయన చేసిన ట్వీట్ ఇప్పుడు బీఆర్ఎస్ శ్రేణుల తప్పుబడుతున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో సీనియర్ ఐపీఎస్?గా ఉన్న సజ్జనార్ పేరు కాంట్రవర్సీగా ఎందుకు మారుతోందనే చర్చ గుప్పుమంటోంది. మరి బీఆర్ఎస్ చేస్తున్న తాజా ఆరోపణల పట్ల సజ్జనార్ ఎలా రియాక్ట్ అవుతారో చూడాలి మరి.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ అనుమానితుడా? నిందితుడా?

మొదటి పేజీ తరువాయి



వారంలో కీలక పరిణామాలు!:

రెండేళ్ల క్రితం నమోదైన ఈ కేసు దర్యాప్తు నత్తనడకన సాగుతోందనే విమర్శలు ఉన్నాయి. ఈ క్రమంలో సీపీ సజ్జనార్ నేతృత్వంలో రెండో సిట్ ఏర్పాటయ్యాక ఇటీవల దర్యాప్తు వేగం పెరిగింది. గత ప్రభుత్వ హయాంలో కీలకంగా వ్యవహరించిన కేటీఆర్, హరీశ్ రావు, సంతోశ్ రావుతో పాటు పలువురు అధికారులను నూతన సిట్ విచారణ జరిపి కీలక ఆధారాలు సేకరించినట్లు తెలుస్తోంది. వీరి స్టేట్ మెంట్ల ఆధారంగా నిన్న కేసీఆర్ ను ప్రశ్నించిన సిట్ ఇక కేసును మరింత ముందుకు తీసుకువెళ్లే దిశగా కసరత్తు షురూచేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రాబోయే వారం లోజుల్లో ఈ కేసులో సంచలనాలు నమోదు అయ్యే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా నిన్నటి విచారణలో కేసీఆర్?ను కీలక అంశాలపై ప్రశ్నలు సంధించిన సిట్ ఈ కేసులో సూత్రదారులు ఎవరు? పాత్రధారులు ఎవరు అనే విషయంలో కీలక ఆధారాలు సేకరించినట్లు సమాచారం. దీంతో ఈ కేసులో అతి త్వరలోనే సిట్ చార్జి షీట్?లో దాఖలు చేయబోతోందనే ప్రచారం జరుగుతుండటంతో ఈ చార్జిషీట్ లో ఎవరెవరి పేర్లు ఉండబోతున్నాయనేది ఉత్కంఠగా మారింది.

అరెస్టులా? విచారణనా?

ఈ కేసులో కేసీఆర్ విచారణ తర్వాత సిట్ ఏం చేయబోతోంది అనేదానిపై రకరకాల వాదనలు వినిపిస్తున్నాయి. అయితే గత ప్రభుత్వంలో కింగ్ పిన్ గా ఉన్న కేసీఆర్ ను విచారించాక విచారించడానికి ఇంకెముంటుందనే వాదన కొంత మందిలో వినిపిస్తుంటే మరి కొందరు మాత్రం కేసీఆర్ కూతురు కవిత దంపతులను సిట్ ప్రశ్నించే అవకాశం ఉందని చర్చించుకుంటున్నారు. సిట్ విచారణకు పిలిస్తే హాజరవుతానని తాజాగా కవిత చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం అని చెబుతున్నారు. ఇక కేసీఆర్ విచారణ పూర్తి కావడంతో ఈ కేసులో ఇక అరెస్టులు ఉంటాయనే ప్రచారం కూడా జరుగుతోంది. టెలిగ్రాఫ్ యాక్ట్ ప్రకారం ఫోన్ ట్యాపింగ్ అత్యంత నేరమైనది కావడంతో ఎలాంటి నోటీసులు లేకుండా అరెస్టులు జరగే అవకాశం లేకపోలేదనే టాక్ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. ఇదే జరిగితే ఎవరిని తొలుత అరెస్టు చేస్తారు అనేది సస్పెన్స్ గా మారింది. ఇప్పటికే అనేక సంచలనాలకు కేరాఫ్?గా మారిన ఫోన్ ట్యాపింగ్ కేసులో భవిష్యత్ లో ఏం జరగనుందో అనేది వేచి చూడాలి.

# దలైలామాకు గ్రామీ అవార్డు

న్యూస్ డెస్క్, 02 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): ప్రముఖ బౌద్ధ, టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామాను ప్రతిష్టాత్మకమైన గ్రామీ అవార్డు వరించింది. ఈసారి ఆయన 'గ్రామీ విజేత'గా నిలిచి ప్రపంచవ్యాప్తంగా అభిమానులను ఆశ్చర్యపరిచారు. ఫిబ్రవరి 1న జరిగిన 68వ గ్రామీ అవార్డుల ప్రీ-సెరిమనీ కార్యక్రమంలో "Meditations: The Reflections Of His Holiness The Dalai Lama" అనే ఆడియో బుక్‌కు గాను ఉత్తమ ఆడియో బుక్, నరేషన్, స్టోరీటెల్లింగ్ విభాగంలో ఈ అవార్డు గెలుచుకున్నారు. 90 ఏళ్ల వయసులో ఈ గౌరవాన్ని అందుకున్న దలైలామా, దర్శకుడు స్టీవెన్ స్పీల్‌బర్గ్ సరసన తొలి సారి గ్రామీ విజేతగా నిలిచారు. ఈ అవార్డును దలైలామా తరఫున ప్రముఖ సంగీతకారుడు రూఫస్ వేన్‌రైట్ స్వీకరించారు. యూట్యూబ్‌లో ప్రసారమైన కార్యక్రమంలో వేదికపై మాట్లాడిన ఆయన.. "నేను దలైలామా కాదు.. కానీ ఈ ప్రాజెక్ట్‌లో భాగమవడం గౌరవంగా భావిస్తున్నాను. ఆయన జ్ఞానమే ఈ కృతికి ప్రాణం" అంటూ వ్యాఖ్యానించారు. ఈ విభాగంలో దలైలామాకు గట్టి పోటీ ఎదురైంది. మిల్లీ వానిల్లీ సభ్యుడు ఫ్యాబ్ మోర్వాన్, అమెరికా సుప్రీంకోర్టు న్యాయమూర్తి కేటంజీ బ్రౌన్ జాక్సన్, గ్రామీ కార్యక్రమ నిర్వాహకుడు ట్రెవర్ నోవా వంటి ప్రముఖులు కూడా ఈ అవార్డుకు పోటీపడ్డారు. ఈ ఆల్బమ్‌లో హిందుస్తానీ శాస్త్రీయ సంగీత ప్రభావంతో రూపొందిన పాటలు ఉన్నాయి. మైండ్‌ఫుల్‌నెస్, సామరస్యం, ఆరోగ్యం వంటి అంశాలపై దలైలామా వ్యాఖ్యలు ఇందులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ ప్రాజెక్ట్‌లో మాగీ రోజర్స్, ఆండ్రా డే వంటి ప్రముఖ గాయకులు కూడా పాల్గొన్నారు. ఈ విజయం ద్వారా ఆధ్యాత్మికత, సంగీతం, సందేశం కలిసిన అరుదైన ప్రయత్నానికి ప్రపంచస్థాయిలో గుర్తింపు లభించినట్లైంది.

## బీ ఫామ్ కోసం పెట్రోల్ పోసుకున్న కాంగ్రెస్ కార్యకర్త

న్యూస్ డెస్క్, 02 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): కాంగ్రెస్ పార్టీలో టికెట్ ఆశిస్తున్న వారు సూర్యాపేట జిల్లా కేంద్రంలో భారీగా ఉన్నారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తి అవడంతో కాంగ్రెస్ పార్టీల నుంచి బీఫారంను పొందేందుకు అభ్యర్థులు తహతహలాడుతున్నారు. ఆదివారం 11 వ వార్డు రాయని గూడెం కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ టిక్కెట్ ఎల్గూరి ఇందిరకు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నందు నిరసన చేపట్టిన విషయం మరవక ముందే సోమవారం ఉదయం 25 వ వార్డు కాంగ్రెస్ పార్టీ నుంచి కోడి శివకు టికెట్ ఇవ్వాలని కోరుతూ పెద్ద ఎత్తున జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ ఆశిస్తున్న కోడి శివ మీడియా ముందు ఆత్మహత్య చేసుకుంటానని పెట్రోలు పోసుకున్నాడు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. గతంలో టికెట్ ఇస్తానని మాట ఇచ్చి ఇప్పుడు ఇవ్వనని తనను ఆవేదనకు గురి చేస్తున్నారని ఆయన తెలిపారు. టైగర్ దామన్న బ్రతికి ఉంటే తనకు టికెట్ ఇచ్చేవాడని ఇప్పుడు గ్రూపు రాజకీయాలతో తనకు టికెట్ రావడం లేదని ఆయన వాపోయారు.

## లోక్‌సభలో రాహుల్ గాంధీ వ్యాఖ్యల దుమారం.. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర అభ్యంతరం

మొదటి పేజీ తరువాయి

జాతీయ భద్రతకు సంబంధించిన విషయాల్లో ఇటువంటి బాధ్యతారహితమైన వ్యాఖ్యలు చేయడం సరికాదని ఈ సందర్భంగా రాహుల గాంధీని రక్షణ మంత్రి మందలించారు.

తన వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ స్పష్టీకరణ

అంతకు ముందు రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై తీవ్రంగా మండిపడ్డ బీజేపీ ఎంపీలు.. నిరసన వ్యక్తం చేశారు. దీంతో సభలో ఒక్కసారిగా గందరగోళ పరిస్థితి నెలకొంది. అనంతరం స్పీకర్ కలుగ చేసుకోవడంతో ఎన్డీయే సభ్యులు వెనక్కి తగ్గారు. ఈ క్రమంలో రాజ్‌నాథ్ సింగ్ అభ్యంతరాలకు రాహుల్ గాంధీ బదులిస్తూ.. తన వద్ద ఉన్న సమాచారం అత్యంత ప్రామాణికమైనదని స్పష్టం చేశారు. తాను ప్రస్తావిస్తున్న అంశాలు ఒక మాజీ ఆర్మీ జనరల్ ఇంకా ప్రచురించని జ్ఞాపకాలు , నోట్స్‌లోనివని ఆయన సభకు తెలిపారు. సరిహద్దుల్లో నెలకొన్న వాస్తవ పరిస్థితులపై ఆర్మీ చీఫ్ చేసిన వ్యాఖ్యలకు, ప్రభుత్వం చెబుతున్న విషయాలకు పొంతన లేదని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ ఆరోపించారు. గతంలోనూ చైనా సరిహద్దు వివాదాలపై రాహుల్ చేసిన వ్యాఖ్యలను రాజ్‌నాథ్ సింగ్ ఖండించిన నేపథ్యంలో, నేటి సభలో మాజీ ఆర్మీ అధికారుల ప్రస్తావన రావడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

## కోడలి అక్రమ సంబంధంపై నిలదీసినందుకు మామ దారుణ హత్య

మొదటి పేజీ తరువాయి

వివరాల్లోకి వెళితే.. రాజేంద్రన్ (64) అనే రైతు తన కొడుకు బి. జయప్రియ (28) అనే మహిళతో వివాహం చేశాడు. అయితే కొద్ది రోజుల క్రితం అతను రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. అప్పటి నుంచి జయప్రియ, మణికందన్ అనే వ్యక్తితో వివాహేతర సంబంధాన్ని సాగిస్తుంది. ఇది గమనించిన రాజేంద్రన్ (64) తీవ్రంగా వ్యతిరేకించాడు.

ఈ విషయంలో రాజేంద్రన్ తనను మందలించాడనే కోపంతో మణికందన్ అతడిని అంతం చేయాలని కుట్ర పన్నాడు. జనవరి 29 రాత్రి రాజేంద్రన్ తన స్నేహితుడితో కలిసి బైక్‌పై వెళ్తుండగా, మణికందన్ తన అనుచరులతో కలిసి వ్యాన్‌లో వచ్చి వారిని అడ్డుకున్నాడు. ఆపై రాజేంద్రన్‌పై పెట్రోల్ పోసి నిప్పంటించి పరారయ్యాడు. మంటల్లో చిక్కుకున్న రాజేంద్రన్ ప్రాణభయంతో రోడ్డుపై పరుగులు తీస్తున్న దృశ్యాలు సిసిటివి కెమెరాల్లో రికార్డ్ అయ్యి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

నలుగురు నిందితుల అరెస్ట్.. హత్య కేసుగా నమోదు

మంటల్లో చిక్కుకొని తీవ్రంగా గాయపడిన రాజేంద్రన్‌ను స్థానికులు కడలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. 70 శాతం గాయాలతో చికిత్స పొందుతూ ఆయన జనవరి 31 శనివారం రాత్రి మరణించారు. అనంతరం కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఈ ఘోరానికి పాల్పడిన ప్రధాన నిందితుడు మణికందన్‌తో పాటు, అతడికి సహకరించిన కోడలు జయప్రియ, మణికందన్ అనుచరుడు గుబేంద్రన్, వ్యాన్ డ్రైవర్ పార్థిబన్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. తొలుత హత్యాయత్నం గా నమోదైన ఈ కేసును రాజేంద్రన్ మరణానంతరం హత్య కేసుగా మార్చి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన తమిళనాడు వ్యాప్తంగా సంచలనం సృష్టించడమే కాకుండా, రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితిపై రాజకీయంగా పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది.

## మోమోస్ పిచ్చి.. ఫ్రీ గా వస్తాయని రూ.85 లక్షల విలువైన నగలిచ్చేశాడు

న్యూస్ డెస్క్, 02 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): మోమోస్ అంటే చాలామందికి ఇష్టం. వీటిలో రకాలు కూడా ఉంటాయి. ఇప్పుడు మోమోస్ కూడా ఒక ఫేమస్ స్ట్రీట్ ఫుడ్ గా మారిపోయింది. ఈ మోమోస్ కు అలవాటుపడిన ఓ బాలుడు.. వ్యాపారుడి మాటలు నమ్మి ఇంట్లోని నగలు తీసుకెళ్లి అతనిచేతిలో పెట్టాడు. వాటి విలువ అక్షరాలా రూ.85 లక్షలు. వివరాల్లోకి వెళ్తే.. ఉత్తరప్రదేశ్ లోని డియోరియా నగరంలో మోమోస్ అమ్ముకునే వ్యక్తి.. ఏడో తరగతి చదువుతున్న విద్యార్థి బలహీనతను కనిపెట్టాడు. ఆ విద్యార్థి రోజూ మోమోస్ ను ఇష్టంగా తినడాన్ని గమనించిన అతను.. మరో ఇద్దరితో కలిసి ఓ ప్లాన్ వేశాడు. తన ఇంట్లో ఉన్న నగలు తెచ్చిస్తే రోజూ ఫ్రీగా మోమోస్ ఇస్తానని చెప్పాడు.

అతని మాటలు నమ్మిన విద్యార్థి.. తన ఇంట్లో ఉన్న రూ.85 లక్షల విలువైన నగలను రోజూ ఒక్కొక్కటిగా తీసుకెళ్లి వారికి అప్పగించాడు.అవి తీసుకున్న ముగ్గురు అక్కడి నుంచి ఉడాయించారు. ఈ విషయం తెలుసుకున్న బాలుడి తండ్రి విమలేష్ మిశ్రా.. తన కొడుకుని ముగ్గురు వ్యక్తులు మ్యానిప్యులేట్ చేశారని, అతని బలహీనతను వాడుకుని నగలు కాజేశారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తన సోదరి ఇంటికి వచ్చి తన నగల గురించి అడిగినపుడు నగలు పోయినట్లు గుర్తించామని తెలిపాడు. తన కొడుకుని నిలదీయగా.. తానే మోమోస్ కోసం ఆ షాపువాడికి ఇచ్చినట్లు చెప్పాడని పేర్కొన్నాడు. కేసు నమోదు చేసిన పోలీసులు.. నిందితుల కోసం గాలిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది.

# సోషల్ మీడియా పోస్టుల వివాదం.. సుప్రీంకోర్టులో తెలంగాణ సర్కార్‌కు షాక్

న్యూస్ డెస్క్, 02 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): సోషల్ మీడియా పోస్టులపై కేసులు నమోదు చేసే విషయంలో తెలంగాణ సర్కార్‌కు అత్యున్నత న్యాయస్థానంలో చుక్కెదురైంది. భావ ప్రకటన స్వేచ్ఛను నొక్కి చెబుతూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ, హైకోర్టు మార్గదర్శకాల్లో తప్పేమీ లేదని స్పష్టం చేసింది. వివరాల్లోకి వెళితే.. బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్త శశిధర్ గౌడ్ (నల్ల బాలు) సీఎం రేవంత్ రెడ్డి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారనే ఆరోపణలతో పోలీసులు ఆయనపై మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. దీనిపై శశిధర్ గౌడ్ గతంలో హైకోర్టును ఆశ్రయించగా, విచారణ జరిపిన న్యాయస్థానం ఆ ఎఫ్ఐఆర్‌లను కొట్టివేసింది. కేసు విచారణ సందర్భంగా హైకోర్టు పోలీసు యంత్రాంగానికి పలు కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. సోషల్ మీడియా పోస్టులపై పోలీసులు కేసులు నమోదు చేయకూడదని చెప్పింది. అదేవిధంగా ప్రతి చిన్న పోస్టుపై ఇష్టం వచ్చినట్లుగా కేసులు పెట్టడానికి వీల్లేదని స్పష్టం చేసింది. రాజ్యాంగం కల్పించిన భావప్రకటన స్వేచ్ఛను గౌరవించాలని అక్షింతలు వేసింది.

సుప్రీంకోర్టులో పిటిషన్.. హైకోర్టు ఇచ్చిన ఈ మార్గదర్శకాలు తమకు ఇబ్బందికరంగా ఉన్నాయని, వీటిని రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ సర్కారు ఇటీవలే సుప్రీంకోర్టులో అప్పీల్ చేసింది. ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూత్రా వాదనలు వినిపిస్తూ.. ఈ మార్గదర్శకాలు పోలీసుల విధులకు ఆటంకంగా మారుతాయని పేర్కొన్నారు. అయితే, ఇరు పక్షాల వాదనలు విన్న సుప్రీం ధర్మాసనం హైకోర్టు తీర్పును తాము అభినందిస్తున్నామని పేర్కొంది. ఇలాంటి మార్గదర్శకాలు ఇవ్వడంలో తప్పేమీ లేదని తేల్చి చెప్పింది. ఈ మేరకు ఇవాళ ప్రభుత్వ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ హైకోర్టు నిర్ణయాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది.

# చిత్తడి నేల దినోత్సవం సందర్భంగా పర్యావరణ సదస్సు




తెలుగు గళం న్యూస్ హనుమకొండ: జన విజ్ఞాన వేదిక హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2న చిత్తడి నేల దినోత్సవాన్ని పురస్కరించుకుని పర్యావరణ సదస్సు నిర్వహించారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, సెయింట్ మ్యాథ్యూస్ హై స్కూల్ విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

ధర్మసాగర్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సమన్వయకర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో విశ్రాంత అటవీ అధికారి కాజీపేట పురుషోత్తం ప్రధాన వక్తగా హాజరయ్యారు. చిత్తడి నేలలు సహజంగానే నీటిని శుభ్రం చేస్తాయని ఆయన తెలిపారు. పట్టణాల విస్తరణ, ఆక్రమణలు, ప్లాస్టిక్ మరియు రసాయన కాలుష్యం, నీటి దుర్వినియోగం, వాతావరణ మార్పుల కారణంగా చిత్తడి నేలలు అంతరించిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.గ్రామాలు, బస్తీలలో ఉన్న చెరువులు, కుంటలను అన్యాక్రాంతం కాకుండా కాపాడుతూ పునరుద్ధరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు





తెలుగు గళం న్యూస్ హన్మకొండ: ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవాన్ని పురస్కరించుకుని హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలో జన విజ్ఞాన వేదిక హన్మకొండ మరియు పర్యావరణ పరిరక్షణ ఐక్య వేదిక వరంగల్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ధర్మసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విరమణ పొందిన అటవీ విభాగాధికారి, పర్యావరణ పరిరక్షణ ఐక్య వేదిక మరియు జన విజ్ఞాన వేదిక హన్మకొండ జిల్లా అధ్యక్షుడు కె. పురుషోత్తం హాజరై విద్యార్థులకు చిత్తడి నేలల ప్రాముఖ్యత, చెరువుల సంరక్షణ వల్ల కలిగే ప్రయోజనాలపై వివరించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా చిత్తడి నేలలు, చెరువుల సంరక్షణపై రూపొందించిన కరపత్రాన్ని విడుదల చేశారు.అలాగే ధర్మసాగర్ సెయింట్ మాథ్యూస్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కూడా కె. పురుషోత్తం ముఖ్య అతిథిగా పాల్గొని పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణపై అవగాహన కల్పించారు. విద్యార్థులతో నీటి సంరక్షణ ప్రతిజ్ఞ చేయించి కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాల్లో పర్యావరణ పరిరక్షణ ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి టి. శ్రవణ్ కుమార్, ప్రతినిధులు దళపతి, శంకర్ రావు, కుమారస్వామి పాల్గొన్నారు. సెయింట్ మాథ్యూస్ పాఠశాల నుండి ప్రధానోపాధ్యాయులు శ్రీ షెరిల్ జాయ్, ఉప ప్రధానోపాధ్యాయురాలు ఆర్. మహేశ్వరి, ఉపాధ్యాయుడు రవికుమార్ హాజరయ్యారు. అలాగే జిల్లా పరిషత్ పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు గణేష్, ఉపాధ్యాయులు శ్రీనాథ్, పాల్గునాచారి, స్వర్ణలత పాల్గొన్నారు.








సత్తుపల్లి రూరల్ ఫిబ్రవరి 2(తెలుగు గళం) న్యూస్: సోమవారం ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం తాళ్లమడ బ్రిడ్జి దిగుతుండగా బంకు దగ్గరలో బైకు కిందకి కుక్క అడ్డు వచ్చి ప్రైవేటు ఉపాధ్యాయుడికి కింద పడగా తీవ్ర గాయాలు అయ్యాయి సత్తుపల్లి నుంచి సీతానగరం ప్రైవేటు పాఠశాలకు వెళుతున్న ఉపాధ్యాయుడికి బ్రిడ్జి దిగుతున్న సమయంలో కుక్క రోడ్డు మీదకు అడ్డు వచ్చి బైక్ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న సత్తుపల్లి 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గొల్లమందల. కృష్ణ,

పైలెట్ రాధాకృష్ణ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు.. తీవ్ర గాయాలు అయినవి ప్రైవేటు ఉపాధ్యాయుడికి భోగెశీ. చెన్నారావు 47 సంవత్సరాలు అక్కడికక్కడే వైద్యం అందించి, సత్తుపల్లి 108 అంబులెన్స్ లో మెరుగైన వైద్యం అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, సకాలంలో స్పందించిన సత్తుపల్లి 108 సిబ్బందిని, భోగెం. చెన్నారావు కుటుంబ సభ్యులు,తాళ్లమడ, సత్తుపల్లి ప్రయాణికులు, 108 జిల్లా మేనేజర్ అవులూరి.దుర్గాప్రసాద్ ప్రోగ్రాం మేనేజర్ షేక్ నజీరుద్దీన్ అభినందించారు

# అక్రిడిటేషన్-2026 వెబ్‌సైట్ ప్రారంభించిన మంత్రి పొంగులేటి





తెలుగు గళం న్యూస్ స్టేట్ బ్యూరో చీఫ్,హైదరాబాద్ ఫిబ్రవరి 2: ఆధునీకరించిన సమాచార పౌరసంబంధాల శాఖ వెబ్‌సైట్‌తో పాటు అక్రిడిటేషన్--2026 పోర్టల్‌ను రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం సచివాలయంలో తన కార్యాలయంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు కోరుకున్న మార్పును రెండేళ్లలోనే చూపించి వారి విశ్వాసాన్ని నిలబెట్టుకున్నామని తెలిపారు. ప్రభుత్వం అధికారం చేపట్టేనాటికి ముఖ్యంగా ఆర్థిక రంగంలో తీవ్ర సంక్షోభం నెలకొన్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఒక్కో మెట్టు ఎక్కుతూ సంక్షోభం నుంచి బయటపడుతూ అభివృద్ధి, సంక్షేమాన్ని వేగవంతం చేస్తున్నామని అన్నారు.ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పుకు నాంది పలుకుతోందని చెప్పారు. వ్యవసాయం, విద్య, వైద్యం, గృహనిర్మాణం, సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఉపాధి కల్పన వంటి రంగాల్లో చేపట్టిన సంస్కరణలు తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలుపుతున్నాయని పేర్కొన్నారు.ఈ మార్పులను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో సమాచార శాఖ పాత్ర అత్యంత కీలకమని, సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకుని మూడో సంవత్సరంలోకి అడుగుపెట్టిందని, తక్కువ కాలంలోనే విశేష విజయాలు సాధించిందన్నారు. ఆరు హామీల అమలు, అదనపు సంక్షేమ పథకాలు, వ్యవసాయ-పారిశ్రామిక అభివృద్ధి ద్వారా తెలంగాణ ఆర్థిక వృద్ధిలో అగ్రస్థానంలో నిలిచిందని తెలిపారు."తెలంగాణ రైజింగ్-2047" దృష్టి పథంతో రాష్ట్రాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రపంచ నగరాలతో పోటీ పడే అభివృద్ధి లక్ష్యాలు, పేదల సంక్షేమం అనే ద్విముఖ వ్యూహంతో పాలన కొనసాగుతోందని, పారదర్శకత-ఆధునికత-సంక్షేమంతో తెలంగాణను దేశానికి ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దామని చెప్పారు.ఈ కార్యక్రమంలో సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి ప్రజాసంబంధాల అధికారి జి. మల్సూర్, అదనపు సంచాలకుడు డీఎస్ జగన్, సంయుక్త సంచాలకుడు రమణ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ కాకతీయ కట్టడాలపై కేంద్రం ప్రత్యేక దృష్టి అవసరం: ఎంపీ డా. కడియం కావ్య



తెలుగు గళం న్యూస్ న్యూఢిల్లీ ఫిబ్రవరి 02: వరంగల్‌లోని కాకతీయుల కాలంనాటి చారిత్రక కట్టడాల సంరక్షణ, అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాలు చేపట్టాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య డిమాండ్ చేశారు. ఈ అంశంపై ఆమె లోక్‌సభలో సంస్కృతి శాఖ మంత్రిని ప్రశ్నించారు.వరంగల్ జిల్లాలోని చారిత్రక కట్టడాలను నేషనల్ మిషన్ ఆన్ మాన్యుమెంట్స్ అండ్ యాంటిక్విటీస్ లేదా ఇతర కేంద్ర పథకాల కింద అభివృద్ధి చేస్తున్నారా? గత మూడేళ్లలో కేటాయించిన నిధులు ఎంత? ఆక్రమణలు, నిర్మాణ నష్టం నివారణకు తీసుకుంటున్న చర్యలు ఏమిటి? అనే అంశాలపై ఎంపీ వివరణ కోరారు.దీనికి సమాధానంగా కేంద్ర సంస్కృతి, పర్యాటక శాఖ మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో పురావస్తు శాఖ ఆధ్వర్యంలో మొత్తం ఎనిమిది కేంద్ర పరిరక్షిత స్మారక కట్టడాలు ఉన్నాయని తెలిపారు.వాటిలో వరంగల్‌లోని వెయ్యి స్తంభాల ఆలయం, వరంగల్ కోట కూడా ఉన్నాయని చెప్పారు.జాతీయ సంరక్షణ విధానానికి అనుగుణంగా ఈ కట్టడాల పరిరక్షణ పనులు నిరంతరం కొనసాగుతున్నాయని, ప్రస్తుతం అవి మంచి స్థితిలో ఉన్నాయని పేర్కొన్నారు.తెలంగాణలో స్మారక కట్టడాల సంరక్షణకు 2022-23లో రూ.15.50 కోట్లు, 2023-24లో రూ.14.38 కోట్లు, 2024-25లో రూ.6.80 కోట్లు కేటాయించగా, అందులో రూ.6.77 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి వెల్లడించారు. హృదయ్ పథకం కింద వరంగల్‌ను వారసత్వ నగరంగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు.2018లో వెయ్యి స్తంభాల ఆలయం వద్ద టైల్ పార్కింగ్, లైటింగ్ సదుపాయాలు కల్పించగా, 2022లో వరంగల్ కోట ఉత్తర ద్వారం, కుష్ మహల్, స్వయంభూ ఆలయ సముదాయం, కీర్తి తోరణం వద్ద ఫసాడ్ లైటింగ్ ఏర్పాటు చేసినట్లు వివరించారు.అయితే వరంగల్ స్మారక కట్టడాల కోసం ఎన్ఎంఎంఎ కింద ప్రత్యేక పథకాలు ప్రతిపాదించలేదని మంత్రి స్పష్టం చేశారు. ఆక్రమణల నివారణకు పురావస్తు శాఖ ఆధ్వర్యంలో షోకాజ్ నోటీసులు జారీ చేయడం, జిల్లా యంత్రాంగం, పోలీసులతో సమన్వయం చేసుకుని తొలగింపులు చేపట్టడం, భద్రతా సిబ్బంది నియామకం, తరచూ తనిఖీలు నిర్వహించడం జరుగుతోందని తెలిపారు.ఈ సమాధానంపై స్పందించిన ఎంపీ డా. కడియం కావ్య, ప్రస్తుతం జరుగుతున్న సంరక్షణ పనులను స్వాగతిస్తూనే, వరంగల్ స్మారక కట్టడాల కోసం ప్రత్యేక కేంద్ర పథకాలు లేకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. కాకతీయుల అమూల్య వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు కాపాడటంతో పాటు వరంగల్ పర్యాటకాభివృద్ధికి దోహదపడేలా కేంద్ర ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టాలని ఆమె కోరారు.

## జూబ్లీహిల్స్ ఆటో డ్రైవర్ల సమస్యలపై ఎమ్మెల్యేకు సిఐటియు వినతి



తెలుగు గళం న్యూస్ హైదరాబాద్: జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలో ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు జూబ్లీహిల్స్ జోన్ కమిటీ గౌరవ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు వినతి పత్రం సమర్పించింది.నియోజకవర్గంలో వేలాది మంది ప్యాసింజర్ ఆటో డ్రైవర్లు ఆటోలను నడుపుతూ తమ కుటుంబాలను పోషిస్తున్నప్పటికీ, ఇటీవల ఉచిత బస్సు సౌకర్యం అమలు మరియు రాపిడో వంటి ప్రైవేట్ సేవలు విస్తరించడంతో ఆటోలకు గిరాకీ తగ్గిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇంధన ధరలు ఎన్నోసార్లు పెరిగినా గత 12 సంవత్సరాలుగా ఆటో మీటర్ రేట్లు పెంచలేదని, పెరిగిన జీవన వ్యయానికి అనుగుణంగా వెంటనే మీటర్ రేట్లు సవరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12,000 నష్టపరిహారం అందిస్తామని ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని కోరారు.అలాగే ఆటో డ్రైవర్ల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులకు గృహాల మంజూరు, బీమా, పెన్షన్ వంటి సామాజిక భద్రతా పథకాలు కల్పించాలని, వారి పిల్లల చదువుకు ప్రత్యేక స్కాలర్షిప్‌లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలను అసెంబ్లీలో ప్రస్తావించి తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జూబ్లీహిల్స్ జోన్ కమిటీ నాయకులు రాపర్తి అశోక్, ఎండి. అసిఫ్, మొయిన్, అబ్దుల్ బాబా, అశోక్ చౌదరి, మహబూబ్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## వెండి ఆభరణాల అపహరణ కేసు ఛేదన

### - ఐదు కిలోల వెండి స్వాధీనం, ఆటో డ్రైవర్ అరెస్ట్




తెలుగు గళం న్యూస్ వరంగల్: వరంగల్ ఇంత జార్గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన వెండి ఆభరణాల అపహరణ కేసును పోలీసులు వేగంగా ఛేదించి నిందితుడిని అరెస్టు చేశారు. సుమారు ఐదు కిలోల వెండి ఆభరణాలను పూర్తిగా స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం, హైదరాబాదుకు చెందిన పంకజ్ యాదవ్ తన వర్కర్స్ విమల్ యాదవ్, ముఖేష్ సోనీలకు వెండి ఆభరణాలు ఇచ్చి వరంగల్‌లో విక్రయించి రావాలని సూచించారు. ఈ క్రమంలో వారు 29-01-2026న హనుమకొండకు చేరుకుని అక్కడి నుంచి ఆటోలో వరంగల్ వైపు ప్రయాణించారు. ప్రయాణ సమయంలో బ్యాగులో ఉన్న వెండి ఆభరణాల గురించి మాట్లాడుకోవడం ఆటో డ్రైవర్ గమనించాడు.అదే రోజు రాత్రి సుమారు 1 గంట సమయంలో వరంగల్‌లో వారు ఆటో దిగిన వెంటనే, వెండి ఆభరణాలు ఉన్న బ్యాగును ఆటోలోనే ఉంచుకుని డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు.బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం.ఎ. షకూర్ నేతృత్వంలో ఎస్ఐ తేజా, పీసీలు కె. సురేష్, పి. దీపక్ సంఘటన ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించి, సాంకేతిక పరిజ్ఞానం సాయంతో ఆటోను గుర్తించారు. నిందితుడు మెరుగు వెంకట్ (తండ్రి: నరసయ్య, నివాసం: కాశిబుగ్గ, వరంగల్)ను అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. కేసును త్వరితగతిన ఛేదించిన పోలీస్ సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

# ప్రజా కంటక కేంద్ర బడ్జెట్‌ను సవరించాలి

## వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు నిధులు పెంచాలి-ఎంసిపిఐ(యు)






తెలుగు గళం న్యూస్ వరంగల్ ఫిబ్రవరి 2: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ ప్రయోజనాలను కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టే విధంగా ఉందని, తక్షణమే బడ్జెట్‌ను సవరించి వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి, గ్రామీణ మౌలిక సదుపాయాలు మరియు ఉపాధి అవకాశాలకు నిధులు పెంచాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు.ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ సోమవారం రోజు ఎంసిపిఐ(యు) నగర కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తాలో బడ్జెట్ ప్రతులను దగ్ధం చేసి నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఎంసిపిఐ(యు) నగర కార్యదర్శి మాలోత్ సాగర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పెద్దారపు రమేష్ మాట్లాడుతూ, "వికసిత్ భారత్" పేరుతో ప్రచార ఆర్భాటం చేస్తూ లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ ప్రవేశపెట్టామని చెప్పుకుంటున్న మోడీ ప్రభుత్వం, ఆచరణలో సంస్కరణల పేరుతో ప్రైవేటీకరణను వేగవంతం చేస్తోందని ఆరోపించారు.ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని, పట్టణీకరణ పేరుతో ప్రజలకు అందిస్తున్న వివిధ సేవలను వాణిజ్యపరంగా మార్చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల వ్యవసాయం, దేశీయ పరిశ్రమలను దివాలా తీయించే విధంగా విధానాలు రూపొందించి, కార్పొరేట్ వ్యవసాయం మరియు విదేశీ పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. గ్రామీణ ఉపాధి మరియు మౌలిక సదుపాయాలకు తగిన కేటాయింపులు చేయకపోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు.దేశ అభివృద్ధికి అనుగుణంగా బడ్జెట్ కేటాయింపుల్లో సమతుల్యత పాటించి, ప్రాధాన్యత రంగాలకు నిధులు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర ప్రతాప్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుంచు జగదీశ్వర్, ముక్కెర రామస్వామి, ఏరియా కార్యదర్శులు ఐతం నాగేష్, మహమ్మద్ మెహబూబ్ పాషా, పరిమళ గోవర్ధన్ రాజు, నగర నాయకులు మాలి ప్రభాకర్, అప్పనపురి నర్సయ్య, నలివెల రవి, జిల్లా కమిటీ సభ్యులు మహమ్మద్ ఇస్మాయిల్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ హక్కులను కాపాడుకుందాం

**విబి జి రాంజీ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి**

**తెలంగాణ గిరిజన సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి**

**భూక్య హరినాయక్ డిమాండ్**



తెలుగు గళం న్యూస్,గార్ల / ఫిబ్రవరి 02, మహబూబాబాద్ జిల్లా : ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో వివిజి రాంజీ చట్టాన్ని తీసుకురావడానికి వ్యతిరేకిస్తూ వెంటనే ఉపసంహరించుకొని 2005 ఉపాధి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్ డిమాండ్ చేశారు. సోమవారం గార్ల ఎంపీడీవో గారికి తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో మెమోరండం ఇవ్వడం జరిగింది.అనంతరం హరి నాయక్ మాట్లాడుతూ ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్లో కార్మిక కర్షక వ్యవసాయ కార్మికులకు బడ్జెట్లో నిధుల కోత విధించటం కార్పొరేట్లకు పెట్టుబడుదారులకు భూస్వాములకు అనుకూలమైన విధానాలు కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తుందని మండిపడ్డారు. విబి జి రామ్ జి చట్టం, విద్యుత్ సవరణ చట్టం, లేబర్ కోడులు రద్దయేంతవరకు ఆందోళన పోరాటాల నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు రూనువాల్ రాజేష్, బానోత్ మోహన్, భూక్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల హక్కులను ఉల్లంగించి, అసమానతలను పెంచే కేంద్ర బడ్జెట్

- **0.0286 శాతం నిధులతో వికలాంగుల అభివృద్ధి ఎలా సాధ్యం?**
- **ఫిబ్రవరి 2న జిల్లా కేంద్రాల్లో బడ్జెట్ పత్రాలను దగ్ధం**
- **ఎన్పిఆర్డి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు**



తెలుగు గళం న్యూస్ ఖమ్మం పట్టణం/ ఫిబ్రవరి 02, ఖమ్మం జిల్లా:ఎన్పిఆర్డి ప్రధాన అధ్యక్షులు డోన్ వాన్ నాగరాజు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పత్రాలను దగ్నం చేయడం జరిగింది వికలాంగుల హక్కులను ఉల్లంఘిస్తుందని, అసమానతను పెంపొందిస్తుందని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఖమ్మం జిల్లా కమిటీ పేర్కొంటుంది.మూడో సారి కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ 2026--27 మినహాయింపు పథాన్ని కొనసాగిస్తుందని, ఇది అసమానత మరియు ఉపాంతీకరణను తీవ్రతరం చేసే స్పష్టమైన కార్పొరేట్ అనుకూల మరియు ధనిక అనుకూల పక్షపాతాన్ని ప్రతిబింబిస్తుంది. వికలాంగుల విషయంలో, ఈ బడ్జెట్ నిర్లక్ష్యం కాదు, హక్కులను చురుకుగా తిరస్కరించడాన్ని సూచిస్తుంది.

వికలాంగుల హక్కుల చట్టం, 2016 ప్రకారం, భారత రాష్ట్రం చట్టబద్ధంగా సమానత్వం, వివక్షత లేని మరియు వికలాంగుల పూర్తి భాగస్వామ్యాన్ని నిర్ధారించాల్సిన బాధ్యత ఉంది. ఈ చట్టం సమ్మిళిత విద్య, ఆరోగ్య సంరక్షణ, ఉపాధి, సామాజిక భద్రత, అందుబాటులో ఉన్న గృహనిర్మాణం, రవాణా మరియు ప్రజా సేవల హక్కులకు హామీ ఇస్తుంది. అయినప్పటికీ ఈ బడ్జెట్‌లోని నిబంధనలు ఈ చట్టబద్ధమైన హక్కులను వాస్తవికతలోకి అనువదించడంలో ఎటువంటి తీవ్రతను చూపించవు. వికలాంగుల సాధికారత శాఖ కు మొత్తం కేటాయింపులలో స్వల్ప పెరుగుదల ఉన్నప్పటికీ, ఈ పెరుగుదల ప్రధానంగా ప్రకటించిన రెండు కొత్త పథకాలకు వెళుతుంది. మొత్తం బడ్జెట్ కేటాయింపులలో కేటాయింపులు 0.0286 శాతం మాత్రమే ఉన్నాయి, ఇది జీడీపీ లో దాదాపు 0.008 శాతం.

దివ్యాంగ్జన్ కౌశల్ యోజన అని పిలవబడేది వికలాంగులకు ఉపాధిని కల్పించడంలో విఫలమైన అసమర్థమైన నైపుణ్య శిక్షణ పథకాల యొక్క మరొక పునరావృతం. నిధులు ఎక్కువగా శిక్షణా సంస్థలకు ప్రవహిస్తాయి, అర్థవంతమైన నైపుణ్య అభివృద్ధి లేదా ఉద్యోగ నియామకానికి తక్కువ ఆధారాలు ఉన్నాయి.

అదేవిధంగా, దివ్యాంగ్జన్ సహారా యోజన కొత్తగా ఏమీ అందించదు; ఇది ఈ ప్రభుత్వం గతంలో ఉపసంహరించుకున్న సహాయాలు మరియు సహాయక పరికరాల తయారీకి ఏఎల్ఐఎంసీఓ కి బడ్జెట్ మద్దతు యొక్క పునఃప్యాకేజింగ్. అయితే, ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే వికలాంగుల అమలు చట్టం కోసం పథకానికి మద్దతు తగ్గడం.

కీలకమైన కేంద్ర పథకాలు, విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి మరియు వ్యవసాయానికి కేటాయింపులలో తీవ్ర తగ్గింపులు వికలాంగులకు మరియు వారి కుటుంబాలకు తీవ్ర పరిణామాలను కలిగిస్తాయి. ఈ కోతలు పాఠశాలలకు అందుబాటులో లేకపోవడం, భరించలేని ఆరోగ్య సంరక్షణ, ఆకలి, అసురక్షిత గృహాలు మరియు జీవనోపాధి అభద్రతకు దారితీస్తాయి. ఆహారం మరియు వ్యవసాయ మద్దతులో కోతలు ముఖ్యంగా గ్రామీణ వికలాంగులను తీవ్రంగా దెబ్బతీశాయి, ఇక్కడ వైకల్యం మరియు పేదరికం చాలా తీవ్రంగా కలుస్తాయి. ముఖ్యంగా, ఇందిరా గాంధీ వికలాంగుల పెన్షన్ పథకంలో ఎటువంటి మెరుగుదల జరగలేదు, ఇది 2012 నుండి నెలకు 300 వద్ద స్తంభించిపోయింది.

మూలధన వ్యయ కోతలు అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, రవాణా మరియు సహాయక సాంకేతిక పరిజ్ఞానాలలో పెట్టుబడులను నిలిపివేసాయి - ఆర్పీడబ్ల్యూడి చట్టం కింద తప్పనిసరి చేయబడిన ప్రాంతాలు. ప్రాప్యత అనేది పొదుపు చర్యలకు నష్టం కలిగించదు.

చాలా వైకల్య సంబంధిత పథకాలను అమలు చేయడానికి బాధ్యత వహించే రాష్ట్ర ప్రభుత్వాలు, తగ్గిన కేంద్ర బదిలీలు మరియు బలహీనమైన జిఎస్టీ వసూళు ,, పెన్షన్లు, పునరావాసం మరియు మద్దతు సేవల ద్వారా ఆర్థికంగా ఉక్కిరిబిక్కిరి చేయబడుతున్నాయి.

వికలాంగుల కోసం, ఆర్థిక మంత్రి ప్రయోగించిన "ఆర్థిక క్రమశిక్షణ" అంటే క్షీణిస్తున్న సంక్షేమం, ప్రజా సేవలను బలహీనపరచడం మరియు మనుగడ ఖర్చులు పెరగడం. కార్పొరేషన్లు మరియు సంపన్నులకు పన్ను రాయితీలు ఇవ్వబడుతున్నప్పటికీ, మన హక్కులను అమలు చేయగలిగేలా చేసే ఖర్చులు క్రమపద్ధతిలో తగ్గించబడతాయి. ప్రభుత్వం ప్రగతిశీల పన్నులను అనుసరించడానికి నిరాకరిస్తుంది మరియు వ్యయ కుదింపుపై ఆధారపడుతుంది, ఇది ప్రజా వ్యవస్థలు మరియు సామాజిక భద్రతా చర్యలపై ఎక్కువగా ఆధారపడిన వికలాంగులకు కూడా అసమానంగా హాని కలిగిస్తుంది.

వైకల్య హక్కులను ఉల్లంఘించే మరియు అసమానతను పెంచే బడ్జెట్ ఆమోదయోగ్యం కాదు. ఖర్చు కోతలను రద్దు చేయాలని, ఆర్పీడబ్ల్యూడి చట్టం అమలుకు కేటాయింపులను పెంచాలని ఎన్పిఆర్డి డిమాండ్ చేస్తుంది.

ఈ కార్యక్రమం నందు సిరికొండ ఉపేందర్, మరాఠి లక్ష్మణ్, పోతనబోయిన పెరుమాళ్ళు, అశోక్, అబ్రహం, వెంకటేశ్వర్లు, లలిత, హసీనా, యాకుబ్, నిషా, శ్రీనివాసరావు, జగదీష్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు ఖమ్మం జిల్లావికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ

# గుండెపోటుతో యువ జర్నలిస్ట్ మృతి



తల్లాడ ఫిబ్రవరి 02, గళం న్యస్: యువ జర్నలిస్టు గుండెపోటుతో మృతి చెందిన సంఘటన తల్లాడ మండలంలో సోమవారం చోటుచేసుకుంది.ఓ ప్రముఖ దినపత్రికలో తల్లాడ మండల రిపోర్టర్ గా పనిచేస్తున్న అద్దంకి సురేష్ (38) తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో గుండెపోటు రావడంతో మల్లవరం గ్రామంలోని వారి ఇంటి వద్ద మృతి చెందారు. మృతుడు తల్లాడ మండల ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శిగా ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలలో పాల్గొని.మండలంలో తనకంటూ పత్రికారంగాలో గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి ఇలా మరణించడంతో వారి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అవుతున్నారు.మృతుడికి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# బట్టుపల్లిలో మారం ప్రసాద్‌కు నివాళులు అర్పించిన మంచాల ఎల్లయ్య



తెలుగు గళం న్యూస్ హన్మకొండ: హన్మకొండ జిల్లా బట్టుపల్లికి చెందిన మారం ప్రసాద్ మృతి పట్ల స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది. ఈ సందర్భంగా మారం ప్రసాద్ పార్థివ దేహాన్ని స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు మరియు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఇదేనా మీ "రూల్ ఆఫ్ లా"... రోజా సంచలన వ్యాఖ్యలు



ఏపీ న్యూస్, 02 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై మాజీ మంత్రి రోజా సంచలన పోస్ట్ పెట్టారు. సీఎం చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఆమె ఫైర్ అయ్యారు. కూటమి అధికారంలో వైసీపీ నాయకులపై దారుణంగా దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. అంబటి రాంబాబు ఇంటిపై ఇటీవల దాడి చేసిన టీడీపీ పార్టీ నేతలు, లేటెస్ట్ గా జోగి రమేష్ ఇంటిపై కూడా దాడి చేసినట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా వైసీపీ నేతల ఇండ్లపై జరిగిన దాడుల వివరాలను తన పోస్టులో వివరించారు.చంద్రబాబు నాయుడు సీఎం అయిన తర్వాత సాక్షి ఆఫీస్, డెక్కన్ క్రానికల్ కార్యాలయాల పైన కూడా దాడులు జరగడం అత్యంత బాధాకరమని ఎమోషనల్ అయ్యారు. రూల్ ఆఫ్ లా అంటే ఇదేనా అంటూ చంద్రబాబు నాయుడును ట్యాగ్ చేస్తూ విమర్శలు చేశారు రోజా. ఏపీలో ప్రతిపక్ష నాయకులు ఉండకూడదా ? ప్రశ్నిస్తే ఇలా దాడులు చేస్తారా ? అని నిప్పులు జరిగారు రోజా. దీంతో రోజా చేసిన ట్వీట్ వైరల్ గా మారింది. ఇది ఇలా ఉండగా.. సీఎం చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో అంబటి రాంబాబును పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈ సంఘటనపై ప్రశ్నించినందుకు జోగి రమేష్ ఇంటిపై కూడా టీడీపీ పార్టీ కార్యకర్తలు దాడి చేశారు. దీంతో ఏపీ రావణ కాష్టగా మారిపోయింది.

# కాంగ్రెస్తోనే వచ్చే రోజుల్లో అభివృద్ధి సాధ్యం

**బీఆర్ఎస్ అభ్యర్థులు డబ్బులు వృథా చేసుకోకండి**

**ఏడేళ్లలో మునిసిపాలిటీ అస్తవ్యస్తం**

**తండాల్లో ఏకగ్రీవాలకు ప్రయత్నించండి**

**ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్**



తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా:గడచిన ఏడేళ్లలో మరిపెడ మునిసిపాలిటీ అస్తవ్యస్తంగా మారిందని, కొత్తగా ఏర్పడిన మునిసిపాలిటీకి నిధులు మంజూరైనా గత పాలకులు ఏ ఒక్క పని చేయలేదని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ ఆక్షేపించారు. సోమవారం మరిపెడ మునిసిపాలిటీలోని లోక్య తండాలో బీఆర్ఎస్ కు చెందిన నాయకులు, మాజీ వార్డు మెంబర్ బోడ వీరన్న, బోడ శ్రీను, బోడ శ్రీనివాస్, బోడ తులస్యలతో పాటుగా 200మంది బోడ సుజాత రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరగా వారికి కండువాలకు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలకులు పట్టణానికి చేసిందేమి లేదని, అందుకే ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టారన్నారు. తండాకు చెందిన కీలక నేతలకు సైతం సముచిత గౌరవం లభించకే నేడు కాంగ్రెస్ గూటికి చేరన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులు కూడా విజ్ఞతతో ఆలోచించి నిర్ణయంతీసుకోవాలని, ఎన్నికల్లో పాల్గొని డబ్బులు వృథా చేసుకోకూడదని హితవు పలికారు. తండాల్లో అంతా ఒకే కుటుంబం అనుకుని ఏకగ్రీవాలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, యువ నేత నూకల అభినవ్ రెడ్డి, మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, మాజీ సర్పంచులు పానుగోతు రాంలాల్, లక్ష్మిపతి, నాయకులు గంధసిరి అంబరీష, కాలం రవీందర్ రెడ్డి, కొంపెల్లి సురేందర్ రెడ్డి, అబ్బాయిపాలెం సర్పంచ్ బోడ సోమ్లా, ఉపసర్పంచ్ షరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి లో క్వింటా ధాన్యానికి 12 కేజీలు కోత విధించి సొమ్ము చెల్లించారని కలక్టర్ కు రైతులు మొర"

## మిల్లర్ల నుండి అన్ని ట్రక్ షీట్ లు తెప్పించి న్యాయం చేస్తాం:శ్రీలత( సివిల్ సప్లై డి.ఎం)






ఖమ్మం,జిల్లాబ్యూరో, ఫిబ్రవరి0,2(తెలుగుగళం)న్యూస్: ఖమ్మంజిల్లా వేంసూరు మండల పరిధిలోని లచ్చన్నగూడెం గ్రామంలో గతేడాది సారవ వరి పంట కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో 12/23 సన్నరకం (సాంబ) వరి ధాన్యానికి క్వింటాకు 4 నుండి 5 కేజీల వరకు కోత విధిస్తున్నట్లు వారికి అనుకూలంగా ఉన్న కొందరి రైతులకు తెలిపి 12 కేజీలు చొప్పున కోత విధించి మిల్లర్లు సొమ్ము తమ బ్యాంకు ఖాతాలలో జమ చేశారని తమకు న్యాయం చేయాలని నష్టపోయిన రైతులు గ్రామ రైతు సంఘం అధ్యక్షులు ఇమ్మడి మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం నగరంలోని కలక్టరేట్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ కు తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,శీలం సత్యనారాయణరెడ్డి,అర్వపల్లి జగన్మోహన్ రావు,సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్ ల నాయకత్వంలో మొర పెట్టుకున్నారు.

సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కలక్టర్ కు ఇచ్చారు.ఆయన స్పందిస్తూ పరిశీలించి న్యాయం చేయాలని జిల్లా సివిల్ సప్లై డి.ఎం.శ్రీలత కు బాధ్యత అప్పగించారు.ఈ సందర్భంగా రైతులు శ్రీలత కు వివరాలు వెల్లడిస్తూ ట్రక్ షీట్లు ఇవ్వమని అడిగినా ఇవ్వడం లేదని,గడప గడపకు తిరుగుతూ ముందే కోత విషయం చెప్పారని,రైతులు ఇష్టపడి ఒప్పుకున్నారని రాసిన దరఖాస్తుపై మేము ఇటీవల మాకు న్యాయం చేయాలని వేంసూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశాక ఐకెపి సిబ్బంది కొంతమందితో సంతకాలు చేయించారని తెలిపారు.అట్టి తప్పుడు దరఖాస్తును మీకు వాట్సాప్ లో కూడా పెట్టి మిమ్మలను తప్పు దోవ పట్టించడానికి యత్నాలు చేస్తున్నారన్నారు.


ప్రశాంతంగా ఉన్న గ్రామంలో రాజకీయ అడ్డుగోడలు పెడుతున్నారని నష్టపోయిన రైతులు అందరికీ పార్టీలకతీతంగా నష్టపోయిన సొమ్మును మిల్లర్ల నుండి ఇప్పించాలని శ్రీలత ను కోరారు.దీంతో అసలు సొమ్ము తో పాటు రాష్ట్ర ప్రభుత్వం రైతులపై గౌరవంతో ప్రకటించి ఇస్తున్న బోనస్ సొమ్ము కూడా నష్టపోయామని న్యాయం చేయాలని వేడుకొన్నారు.ఆమె స్పందిస్తూ నేలకొండపల్లి మిల్లర్ల నుండి అన్ని ట్రక్ షీట్స్ తెప్పించి లోపాలను పరిశీలించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో: నాయుడు శ్రీనివాసరావు,సిద్దినిబోయిన వెంకటరమణ,బోయినపల్లి సత్యనారాయణ,పత్తేపరుపు రామాంజనేయులు,లక్ష్మయ్య,శ్రీనివాసరావు,ఇమ్మడి పుల్లారావు,మారాఘవరావు,పోలంపల్లి హనుమంతరావు,పర్సా నాగేశ్వరరావు,ఉమ్మడి యాకోబు,రాయల నరసింహారావు,పిల్లి వెంకటేశ్వరరావు,నాయుడు నరసింహారావు,ఇమ్మడి శంకరరావు,నందికోల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# లక్షల రూపాయల నష్టం జరిగిందని"బోనస్ పోయిందని రైతుల ఆవేదన"

## కారకులపైన చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్"



రైతు ఇమ్మడి మల్లేశ్వరరావు



మహిళా కౌలురైతు సిద్దినిబోయిన వెంకట రమణ



రైతు పత్తేపరుపు రామాంజనేయులు



రైతు నాయుడు శ్రీనివాసరావు



రైతు బోయినపల్లి సత్యనారాయణ

ఖమ్మం,జిల్లా బ్యూరో, ఫిబ్రవరి02 (తెలుగుగళం) న్యూస్: సోమవారం ఖమ్మంజిల్లా వేంసూరు మండల పరిధిలోని లచ్చన్నగూడెం గ్రామానికి చెందిన కొందరు రైతులు జిల్లా కలక్టరేట్ ప్రాంగణంలో తెలుగు గళం జాతీయ తెలుగు దినపత్రిక ఎదుట తమకు న్యాయం చేయాలని గోడు వెళ్లబోసుకున్నారు.వివరాలలోకి వెళ్తే గ్రామంలో తాము గతేడాది సాగు చేసిన సారవ వరి పంటను ప్రభుత్వం ఐకెపి ద్వారా తమ గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో అమ్మి లక్షలరూపాయల సొమ్ము నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. క్వింటాకు 4 నుండి 5 కేజీల వరకు కోత విధిస్తున్నట్లు కొందరి రైతులకు నేలకొండపల్లి మిల్లర్లు ఐకెపి సిబ్బంది ద్వారా సమాచారం ఇచ్చి క్వింటాకు 10 నుండి12 కేజీల వరకు కోత కోసి డబ్బులు జమ చేశారని అప్పుడు మోసపోయామని తెలుసుకొని ఆందోళన బాట పట్టామని కౌలురైతు ఇమ్మడి మల్లేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు.మహిళా రైతు సిద్ధినిబోయిన వెంకటరమణ మాట్లాడుతూ ట్రక్ షీట్ లు ఇవ్వమని అడిగినా ఇవ్వడం లేదని 150 బస్తాలు అమ్మగా 18 బస్తాలకు కోత విధించి సొమ్ము జమ చేశారని నేను ఎలా బ్రతికేదని మా వద్దు మంచివే అని మొర పెట్టుకున్నా అందరికీ కటింగ్ చేశాం మీకు కూడా కటింగ్ చేశాం అని పొంతన లేని సమాధానం చెప్పారని న్యాయం చేయాలని కలక్టరేట్ కు వచ్చానని తెలిపారు.మరో రైతు పతేపరపు రామాంజనేయులు మాట్లాడుతూ 290 బస్తాలు అమ్మగా 40 బస్తాలకు కోత విధించి సొమ్ము చెల్లించారని ముందస్తు సమాచారం కూడా చెప్పలేదని స్పష్టం చేశారు.ధాన్యం ఎగుమతి చేసిన రెండో రోజు ఐకెపి సిబ్బందిని అడగగా ట్రక్ షీట్ వచ్చాక కటింగ్ తెలుస్తోందని 15 రోజులు పడుతుందని చెప్పి ఓటిపి చెప్పాక 12 కేజీలు చొప్పున కోత విధించిన విషయం గమనించిట్లు తెలిపారు.ఎక్కడ అన్యాయం జరిగిందో తమ సొమ్ము ఎవరు కాజేశారో అధికారులు తేల్చి న్యాయం చేయాలని కోరారు.అనంతరం మరో రైతు నాయుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ 408 బస్తాలు అమ్మగా 51 బస్తాలు కటింగ్ చేసి సొమ్ము చెల్లించారని ఆవేదన వ్యక్తం చేశారు.కౌలు చేసి ఇక ఎలా బతికి బట్ట గట్టాలని న్యాయం చేయాలని కలక్టర్ అని ప్రాధేయపడినట్టు తెలిపారు.మరో రైతు బోయినపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ 156 బస్తాలు అమ్మగా 21 బస్తాలకు కోత విధించి సొమ్ము జమ చేశారని తెలిపారు.తమకు న్యాయం చేయాలని కోరారు.మొత్తంగా చూస్తే జిల్లా కలక్టర్ అన్నదాతల ఆక్రందనపై కరుణించి పూర్తి వివరాలు సేకరిస్తే తీగ లాగితే డొంక కదిలింది అని వెనకటికి పెద్దలు చెప్పినట్లు లక్షలాది రూపాయల అవినీతి, అక్రమాలు,కారకులు బట్ట బయలు అయ్యే అవకాశం ఉన్నట్లు అగుపిస్తుంది.మరి ఇక ఏమి చేస్తారో వేచి చూద్దాం.

# జోరుగా 12వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి గంట్ల గౌతమ్ రెడ్డి ఇంటింటి ప్రచారం

## ప్రచారంలో చిన్న పెద్ద తేడా లేకుండా ముందుకు వెళ్తున్న వైనం





తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా: మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి గంట్ల గౌతమ్ రెడ్డి సోమవారం ఇంటింటి ప్రచారం విస్తృతంగా పర్యటించి ప్రచారం నిర్వహించారు, 12వ వార్డులోని ప్రజలను నేరుగా కలుస్తూ తనకు మద్దతు తెలపాలని అభ్యర్థించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రునాయక్ సారధ్యంలో వారి సూచనల తో 12వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని, తమను భారీ మెజార్టీతో గెలిపించాలని,వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు, వార్డులో ఉన్న ప్రజా సమస్యలను తమ సొంత సమస్యలుగా భావించి ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని హామీ ఇచ్చారు, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, ఇంటింటికి సన్న బియ్యం,కళ్యాణ లక్ష్మి, రైతులకు రుణమాఫీ, క్వింటాకు 500 రూపాయల బోనస్, వంటి పథకాలు అద్భుతంగా అమలవుతున్నాయని, ఈ అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు, ప్రచారంలో చిన్న పెద్ద లేకుండా అందర్నీ కలుస్తూ ఆప్యాయంగా పలకరిస్తూ మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించండి అని ఓటర్లను కోరారు,ఈ కార్యక్రమంలో వెర్మారెడ్డి ప్రవీణ్ రెడ్డి,సంతోష్ రెడ్డి,గుండగని నరేష్,దశరథ్,మహేష్ భరత్,వెంకన్న,ఎడెల్లి పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో అరాచకాలపై జాతీయ స్థాయి ఉద్యమం : బొత్స సత్యనారాయణ




ఏపీ న్యూస్, 02 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలపై జాతీయ స్థాయి ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉన్నామని శాసన మండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వెల్లడించారు. సోమవారం విశాఖపట్నంలో మీడియాతో మాట్లాడారు. జాతీయ ఉద్యమం కోసం వైఎస్ జగన్‌తో మాట్లాడి కార్యాచరణ ప్రకటిస్తామని పేర్కొన్నారు.

చంద్రబాబు ప్రభుత్వం చట్టాలను చేతుల్లోకి తీసుకుని వైసీపీ నాయకులపై మూడ్రోజులుగా దుర్మార్గానికి పాల్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి అంబటి ఇళ్లు దహనం, జోగి రమేష్ ఇంటిపై పెట్రోలు బాంబులు వేయడం దౌర్జన్య పాలనకు పరాకాష్ట అని విమర్శించారు. జరుగకూడని సంఘటన జరిగితే అందుకు బాధ్యులెవరంటూ ప్రశ్నించారు. రాష్ట్రం మరో బిహార్ మాదిరిగా తయారవుతుందని ఆరోపించారు. శాంతి భద్రతల పర్యవేక్షణకు నియమించబడ్డ రాష్ట్ర డీజీపీ ఏం చేస్తున్నారని మండిపడ్డారు.

చంద్రబాబు వద్ద ఉడుంగి పనికోసం కాదని అన్నారు.దాడులు ప్రోత్సహించి చంద్రబాబు అప్రతిష్ఠ మూటకట్టుకోవద్దని హితవు పలికారు. రాష్ట్రంలో ఏదో ఒక సమస్య వస్తే దానిని డైవర్ట్ చేయడానికి ప్రజలు ఇబ్బందులు పడేవిధంగా అనేక రకాలు కుట్రలు చేస్తారని ఆరోపించారు. రాష్ట్రంలో హింసకాండ జరిగితే బీజేపీ, జనసేన ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు.

అంబటి రాంబాబు ఎప్పుడు లైన్ తప్పి మాట్లాడలేదని అన్నారు. కేంద్ర మంత్రి పౌరుషంగా మాట్లాడడంపై అభ్యంతరం సంపద సృష్టిస్తామని చెప్పి విశాఖలో ఉన్న రూ.5 వేల కోట్ల విలువైన భూములను కుటుంబ సభ్యులకు దారాదత్తం చేస్తున్నారని ఆరోపించారు. కూటమి తాటాకు చప్పుళ్లకు వైసీపీ బెదరదని అన్నారు.

# తప్పు చేసిన ప్రతి ఒక్కరిని చట్టపరంగా శిక్షిస్తాం : చంద్రబాబు



ఏపీ న్యూస్, 02 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): ఏపీలో అలజడి సృష్టించి శాంతి భద్రతలకు భంగం కలిగించేందుకు వైసీపీ ప్రజలను రెచ్చ గొట్టే చర్యలకు దిగుతుందని సీఎం చంద్రబాబు నాయుడు ఆరోపించారు. టీడీపీ శ్రేణులు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండి సంయమనం పాటించాలని సూచించారు.

రాష్ట్రంలో ఇటీవల చోటు చేసుకుంటున్న పరిణామాలపై సోమవారం నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో అన్ని జిల్లాల టీడీపీ నాయకులతో మాట్లాడారు. రాష్ట్రంలో తప్పులు చేసిన వారిని చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తిరుమల లడ్డూ వ్యవహారంలో అడ్డంగా దొరికిపోయిన వైసీపీ నాయకులు కల్తీ జరుగలేదని ప్రజల దృష్టిని మరల్చేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు.

కార్యకర్తలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని, మంత్రులు, నాయకులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. హింస, విధ్వంసం, అవినీతి ధ్యేయంగా ఆవిర్భవించిన వైసీపీ ట్రాప్‌లో పడోద్దని హితవు పలికారు. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమిపై అనవసర విషయాల్లో అవాస్తవాలను ప్రచారం చేస్తుందని ఆరోపించారు. పెట్టుబడులు సాధించి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నదే ధ్యేయమని అన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో మంత్రులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్‌లో బందీగా ఉన్న ఏపీ మత్స్యకారుల విడుదల



ఏపీ న్యూస్, 02 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): సరిహద్దు దాటారనే ఆరోపణలతో గత ఆరు నెలలుగా బంగ్లాదేశ్ జైలులో ఉన్న ఏపీ మత్స్యకారులు విడుదలై సురక్షితంగా స్వదేశానికి చేరుకున్నారు. గత అక్టోబర్‌లో తొమ్మిది మంది మత్స్యకారులు వేటకు వెళ్లి బంగ్లాదేశ్ సరిహద్దు దాటారు. దీంతో అక్కడి నేవీ అధికారులు వారిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి బాగర్‌హాట్ జైలుకు పంపారు.

బాధిత కుటుంబ సభ్యుల వినతుల మేరకు భారత దౌత్య అధికారులు బంగ్లాదేశ్ ప్రభుత్వంతో సంప్రదిపులు జరిపారు. ఎట్టకేలాగు ఇరుదేశాల అధికారుల సంప్రదింపుల అనంతరం ఇండియన్ కోస్ట్‌గార్డ్ పర్యవేక్షణలో మత్స్యకారులను విశాఖకు తరలించి స్థానిక పోలీసులకు అప్పగించారు. బంగ్లా బందీలో మత్స్యకారులను విడిపించినందుకు భారత ప్రభుత్వానికి బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# ఉదయం ఖాళీ కడుపుతో అరటి పండును తినవచ్చా..?
# వైద్యులు ఏం చెబుతున్నారు..?



హెల్త్ న్యూస్, 02 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): అత్యంత పోషకమైన, శక్తితో నిండిన ఆహారాల్లో అరటిపండు ఒకటి. అరటిపండు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. దీనిలో పొటాషియం, విటమిన్ బి6, మెగ్నీషియం వంటి ఎన్నో పోషకాలు ఉంటాయి. శక్తిని అందించడంలో, జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో, రక్తపోటును తగ్గించడంలో ఇలా అనేక రకాలుగా అరటిపండు మనకు సహాయపడుతుంది. ఉదయం పూట ఆహారంలో భాగంగా కొందరు పండ్లను తీసుకుంటూ ఉంటారు. అందులో భాగంగా ఉదయం ఖాళీ కడుపుతో అరటిపండును తీసుకోవచ్చా లేదా అన్న సందేహం కలుగుతూ ఉంటుంది. అసలు ఖాళీ కడుపుతో అరటిపండును తీసుకోవచ్చా లేదా, ఖాళీ కడుపుతో అరటిపండును తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు, దుష్ప్రభావాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

రక్త పోటు అదుపులో..

ఉదయం మేల్కొన్న తరువాత శరీరం రోజును ప్రారంభించడానికి సిద్ధంగా ఉంటుంది. రోజును ప్రారంభించే ముందు ఉదయం పూట మనం తీసుకునే ఆహార విషయంలో జాగ్రత్తలు పాటించడం అవసరం. ఖాళీ కడుపుతో తీసుకునే ఆహారం మన శక్తి స్థాయిలను, మన శరీర జీవక్రియలను గణనీయంగా ప్రభావితం చేస్తుంది. అలాగే రాత్రంతా ఉపవాసం ఉన్న తరువాత శరీరానికి శక్తిని అందించడానికి, హైడ్రేట్ చేయడానికి పోషకాలు చాలా అవసరం. కనుక ఉదయం మనం తీసుకునే ఆహారం ఆకలిని తీర్చడంతో పాటుగా జీవక్రియలను మెరుగుపరిచేదిగా, శక్తిని అందించేదిగా ఉండాలి. కనుక ఉదయం పూట అరటిపండ్లను తీసుకోవడం వల్ల ఆకలి తీరడంతో పాటు శరీరానికి కావల్సిన శక్తి, పోషకాలు అన్నీ అందుతాయి. ఖాళీ కడుపున అరటి పండ్లను తీసుకోవడం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. రక్తపోటు స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. ఉదయం ఖాళీ కడుపుతో అరటిపండును తీసుకోవడం ప్రయోజనకరంగానే ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. అయితే ప్రయోజనాలతో పాటు కొన్ని దుష్ప్రభావాలు కూడా ఉంటాయని వారు తెలియజేస్తున్నారు.

అందరికీ సరిపోదు..

ఖాళీ కడుపుతో అరటిపండును ఉదయం పూట తీసుకోవడం అందరికి సరిపోదని వారు సూచిస్తున్నారు. అరటిపండ్లను ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల శరీరం ఇనుమును గ్రహించే సామర్థ్యం తగ్గుతుంది. దీంతో శరీరం మొత్తం శక్తి స్థాయిలు కూడా తగ్గుతాయి. రోగనిరోధక శక్తి కూడా తగ్గుతుంది. అలాగే అరటిపండులో క్యాలరీలు తక్కువగా ఉన్నప్పటికీ దీనిని తిన్న కొన్ని నిమిషాలకే ఆకలి పెరుగుతుంది. దీని వల్ల మనం అతిగా తినే అవకాశం కూడా ఉంది. తద్వారా శరీర బరువు కూడా పెరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. అంతేకాకుండా అరటిపండులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది కనుక ఇది కొందరిలో కడుపు నొప్పికి కారణమవుతుంది. ఫైబర్ సాధారణ మోతాదులో తీసుకోవడం వల్ల ప్రయోజనకరంగా ఉంటుంది. కానీ ఖాళీ కడుపుతో తీసుకునే ఫైబర్ కొందరిలో కడుపులో చికాకు, ఉబ్బరం గ్యాస్ వంటి సమస్యలను కూడా కలిగిస్తుంది. కనుక సున్నితమైన జీర్ణాశయం ఉన్న వారు ఖాళీ కడుపుతో అరటిపండును తీసుకోకపోవడమే మంచిది.

# బీర్ లేదా విస్కీ.. రెండింటిలో దేన్ని తీసుకోవాలి..?
# ఎంత మోతాదులో తీసుకుంటే లాభం కలుగుతుంది..?



హెల్త్ న్యూస్, 02 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): ఆల్కహాల్ విషయానికి వస్తే బీర్, జిన్, వోడ్కా నుండి విస్కీ రమ్ వరకు చాలా మందికి ఇవి అన్నీ తెలిసే ఉంటుంది. మితంగా ఆల్కహాల్ తీసుకోవడం వల్ల మన శరీరానికి కూడా మేలు కలుగుతుందని నిపుణులు కూడా చెబుతూ ఉంటారు. మితంగా ఆల్కహాల్ తీసుకోవడం మంచిదే అయినప్పటికి బీర్, విస్కీలలో ఏది మంచిది, ఏది ఆరోగ్యకరమైనదో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. ఆల్కాహాలిక్ పానీయాల విషయానికి వస్తే బీర్, విస్కీ రెండు కూడా ప్రజాదరణ పొందినవే. అయితే వాటిలో ఉండే క్యాలరీలు, ఆల్కహాల్ కంటెంట్, పోషకవిలువలు, దీర్ఘకాలిక ప్రభావాలు వాటి మధ్య వ్యత్యాసాన్ని సృష్టిస్తాయి. సాధారణంగా బీర్ లో 4 నుండి 6 శాతం ఆల్కహాల్ ఉంటుంది. ఆల్కహాల్ తక్కువగా ఉన్న కారణంగా దీని వినియోగం ఎక్కువగా ఉంటుంది. విస్కీలో 40 శాతం కంటే ఎక్కువగా ఆల్కహాల్ ఉంటుంది. దీనిని కొద్దిగా తీసుకున్నా కూడా ప్రభావం ఎక్కువగా ఉంటుంది.

బీర్ లో అయితే..

ఆల్కహాల్ కంటెంట్ ఎలా ఉన్నప్పటికీ వీటిని మితంగా తీసుకోవడం అవసరం. బీర్ ఎక్కువగా తీసుకోవడం వల్ల మన శరీరంలోకి ఆల్కహాల్ ఎక్కువగా వెళ్తుంది కనుక వీటిని మితంగా తీసుకోవడం మంచిది. అలాగే బీర్ లో కార్బొహైడ్రేట్స్, క్యాలరీలు అధికంగా ఉంటాయి. బీర్ లో దాదాపు 150 నుండి 200 క్యాలరీలు ఉంటాయి. విస్కీలో కార్బొహైడ్రేట్స్, క్యాలరీలు తక్కువగా ఉంటాయి. 60ఎంఎల్ పెగ్‌లో దాదాపు 70 క్యాలరీలు ఉంటాయి. బీర్ ను తీసుకోవడం వల్ల శరీర బరువు పెరుగుతుంది. కనుక బీర్ ను కూడా మితంగా తీసుకోవడం అవసరం. ఇక గుండె ఆరోగ్యం విషయానికి వస్తే రెండు కూడా ప్రయోజనాలను అందిస్తాయని చెప్పవచ్చు. అధ్యయనాల ప్రకారం బీర్ లో పాలీఫినాల్స్, బి విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మంచి కొలెస్ట్రాల్ ను పెంచడంలో, గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో సహాయపడతాయి.

విస్కీ అయితే..

విస్కీలో ఎల్లాజిక్ యాసిడ్ ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో దోహదపడుతుంది. అయితే విస్కీలో అధిక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి కనుక బీర్ కంటే విస్కీ గుండె ఆరోగ్యానికి మరింత మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అదే విధంగా కాలేయ ఆరోగ్యం విషయానికి వస్తే అధికంగా తీసుకోవడం వల్ల ఇవి రెండు కూడా కాలేయ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. బీర్ ఎక్కువగా తాగడం వల్ల ఆల్కహాల్ ఎక్కువగా శరీరంలోకి వెళ్లి కాలేయంపై ఒత్తిడిని కలిగిస్తుంది. విస్కీ బలంగా ఉన్నప్పటికీ దీనిని తక్కువగా తాగుతారు కనుక ఆల్కహాల్ ఎక్స్‌పోజర్ ను తగ్గిస్తుంది. బీర్ ను ఎక్కువగా తీసుకోవడం కంటే విస్కీని తక్కువగా తీసుకోవడం వల్ల కాలేయానికి ఎక్కువగా హాని కలగకుండా ఉంటుంది.

దేన్ని తీసుకోవాలి..?

జీర్ణక్రియ, పేగు ఆరోగ్యానికి వస్తే బీర్ లో ప్రోబయోటిక్స్, ఫైబర్ వంటి పోషకాలు ఉంటాయి. పేగు ఆరోగ్యానికి తోడ్పడతాయి. అయితే బీర్ ను తీసుకోవడం వల్ల కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తలెత్తుతాయి. విస్కీలో గ్లూటెన్ ఉండదు. దీనిని తీసుకోవడం వల్ల కొందరిలో జీర్ణక్రియ సులభతరం అవుతుంది. ఇక దేనిని తీసుకోవాలి అనే విషయానికి వస్తే బరువు పెరగకూడదు అనుకునే వారు విస్కీని ఎంచుకోవడం మంచిది. గుండె ఆరోగ్యానికి రెండు కూడా ఎంతో కొంత మేలు చేస్తాయి. అయితే కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి రెండింటిని మితంగా తీసుకోవడం మంచిది. బీర్, విస్కీ రెండు కూడా మన శరీరానికి లాభాన్ని , నష్టాన్ని కలిగిస్తాయి. ఆల్కహాల్ కంటెంట్ ఉన్న ఏ పానీయాన్ని అయినా మితంగా తీసుకోవాలని నిపుణులు తెలియజేస్తున్నారు.

## బాయ్ కాట్ వివాదం..పాకిస్తాన్ నిర్ణయంపై బీసీసీఐ కీలక ప్రకటన



స్పోర్ట్స్ న్యూస్, 02 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): టీ20 ప్రపంచ కప్ 2026 టోర్నమెంట్ లో పాకిస్తాన్ ఆడడంపై మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ టోర్నమెంట్ లో భారత్ తో మినహా అన్ని మ్యాచ్ లు ఆడతామని పాకిస్తాన్ వెల్లడించింది. ఈ నేపథ్యంలో బీసీసీఐ అధికారి రాజీవ్ శుక్లా స్పందించారు. ఎలాంటి వివాదాలు మాట్లాడకుండా సింపుల్ గా ఈ అంశంపై క్లారిటీ ఇచ్చారు రాజీవ్ శుక్లా. పాకిస్తాన్ బాయ్ కాట్ చేయడంపై ఐసీసీ చూసుకుంటుందన్నారు.

పాకిస్తాన్ బాయ్ కాట్ పై స్పందించిన బీసీసీఐ

టీ20 ప్రపంచ కప్ 2026 టోర్నమెంట్ నేపథ్యంలో ఇండియా మ్యాచ్ పాకిస్తాన్ బాయ్ కాట్ చేయడంపై బీసీసీఐ తరపున రాజీవ్ శుక్లా స్పందించారు. ఈ విషయంపై ఇప్పటికే ఐసీసీ పెద్ద స్టేట్మెంట్ ఇచ్చిందని తెలిపారు. క్రీడాల స్ఫూర్తికి విరుద్ధంగా పాకిస్తాన్ నిర్ణయం తీసుకోకూడదని ఐసీసీ సూచనలు చేసినట్లు స్పష్టం చేశారు. రాజకీయాలకు, క్రీడలకు సంబంధం ఉండకూడదని అంతర్జాతీ క్రికెట్ కౌన్సిల్ వెల్లడించిందని గుర్తు చేశారు.

దానికి భారత క్రికెట్ నియంత్రణ మండలి కూడా కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఇక ఈ వివాదం పై బీసీసీఐ ఎలాంటి స్టేట్మెంట్ చేయదలచుకోలేదు అన్నారు. ఏ విషయం ఉన్నా ఐసీసీతో చర్చిస్తామని తెలిపారు రాజీవ్ శుక్లా. దీంతో రాజీవ్ శుక్లా చేసిన వ్యాఖ్యలు వైరల్ గా మారారు. ఇది ఇలా ఉండగా టీ20 ప్రపంచ కప్ 2026 నేపథ్యంలో ఇండియా వర్సెస్ పాకిస్తాన్ జట్ల మధ్య మ్యాచ్ జరుగాల్సి ఉంది. ఈ నెల 15వ తేదీన అంటే ఆది వారం రోజులన ఇండియా వర్సెస్ పాకిస్తాన్ జరగాలి. కానీ ఇప్పుడు ఆ మ్యాచ్ జరుగడం కష్టమే అంటున్నారు.

## టీ20 ప్రపంచ కప్ కంటే ముందు ఆస్ట్రేలియా మరో షాక్




స్పోర్ట్స్ న్యూస్, 02 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): టీ20 ప్రపంచ కప్ 2026 టోర్నమెంట్ మొదలుకాక ముందే ఆస్ట్రేలియాకు మరోసారి తగిలింది. ఇప్పటికే ప్యాట్ కమిన్స్ ఈ టోర్నమెంట్ కు దూరం కాగా... ఇప్పుడు మరో బౌలర్ దూరమవుతున్నట్లు తెలుస్తోంది. గ్రూప్ స్టేజ్ మ్యాచ్ లకు జోష్ హేజల్ వుడ్ దూరం కాబోతున్నట్లు తెలుస్తోంది. కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల ఫస్ట్ హాఫ్ కు జోష్ హేజల్ వుడ్ దూరం కాబోతున్నట్లు సమాచారం అందుతోంది. దీంతో ఆస్ట్రేలియన్ ఫ్యాన్స్ ఉలిక్కి పడుతున్నారు.

కష్టాల్లో ఆస్ట్రేలియా

టీ20 ప్రపంచ కప్ 2026 కోసం ఇప్పటికే ఆస్ట్రేలియా జట్టును ప్రకటించారు. ఇవాళ లేదా రేపు కొలంబోకు చేరుకోనుంది ఆసీస్. ఇలాంటి తరుణంలోనే ప్యాట్ కమిన్స్ ఈ టోర్నమెంట్ కు దూరం కాగా, ఇప్పుడు జోష్ హేజల్ వుడ్ కూడా స్టార్టింగ్ మ్యాచ్ లకు దూరం కానున్నట్లు టాక్ నడుస్తోంది. అటు మిచెల్ స్టార్క్ రిటైర్మెంట్ ఇచ్చాడు. పాకిస్తాన్ తో జరిగిన టీ20 సిరీస్ ను కోల్పోయింది ఆసీస్. ఇలాంటి తరుణంలో కష్టాల్లో ఆస్ట్రేలియా ఉన్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి.

## క్రీడల్లో రాజకీయ జోక్యం దురదృష్టకరం.. భారత్-పాక్ మ్యాచ్ బహిష్కరణపై శశి థరూర్




స్పోర్ట్స్ న్యూస్, 02 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): టీ20 వరల్డ్ కప్ 2026లో భారత్‌తో జరగాల్సిన మ్యాచ్‌ను పాకిస్థాన్ బహిష్కరిస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ స్పందిస్తూ.. తీవ్ర విచారం వ్యక్తం చేశారు. క్రీడలను ఈ విధంగా రాజకీయం చేయడం రెండు వైపులా అవమానకరమని ఆయన అసహనానని వ్యక్తం చేశారు. ముఖ్యంగా బంగ్లాదేశ్ క్రికెటర్ ముస్తాఫిజుర్ రెహమాన్ కోల్‌కతా తరపున ఆడేందుకు కాంట్రాక్ట్ నిరాకరించడం దురదృష్టకరమని, దీనికి ప్రతిస్పందనగా బంగ్లాదేశ్ చేసిన రియాక్షన్ అతిగా ఉన్నప్పటికీ, పాకిస్థాన్ ఇప్పుడు దానికి సంఘీభావం తెలపడం వల్ల పరిస్థితి అదుపు తప్పుతోందని అన్నారు. రాజకీయ విభేదాలు క్రీడా మైదానంలోకి రావడం క్రీడా స్ఫూర్తిని దెబ్బతీస్తుందని ఎంపీ థరూర్ ఆవేదన వ్యక్తం చేశారు.

ఐసీసీ జోక్యం చేసుకోసుకొని.. ముగింపు పలకాలని పిలుపు

ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ ఉన్న క్రికెట్ వంటి ఆట ప్రజలను ఏకం చేసే సాధనంగా ఉండాలి తప్ప, విభజించేలా ఉండకూడదని ఎంపీ శశి థరూర్ పేర్కొన్నారు. ప్రస్తుతం నెలకొన్న ఈ ఉద్రిక్త పరిస్థితులపై ఐసీసీ తక్షణమే స్పందించి, ఒక అత్యవసర వేదికను ఏర్పాటు చేసి సంబంధిత దేశాలతో చర్చలు జరపాలని ఆయన సూచించారు. “ఈ అర్థం లేని గొడవలకు స్వస్తి పలుకుదాం” అని పిలుపునివ్వాల్సిన సమయం ఆసన్నమైందని, ఇలాంటి పరిస్థితులను నిరంతరం కొనసాగించలేమని ఆయన స్పష్టం చేశారు. క్రీడలను రాజకీయాలకు అతీతంగా చూడాలని కోరుతూ, అందరూ కలిసి కూర్చుని ఈ వివాదాన్ని

## రంజీ ట్రోఫీలో యశస్వీ.. కెప్టెన్‌గా శార్దూల్..!

స్పోర్ట్స్ న్యూస్, 02 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): భారత స్టార్ ఆటగాళ్లు రంజీ ట్రోఫీలో బరిలోకి దిగుతున్నారు. టీ20 ప్రపంచకప్ స్క్వాడ్‌కు ఎంపికవ్వని ఓపెనర్ యశస్వీ జైస్వాల్ , శార్దూల్ ఠాకూర్ లు ముంబై జట్టు తరఫున ఆడేందుకు సిద్ధమవుతున్నారు. లార్డ్స్ శార్దూల్ కెప్టెన్‌గా వ్యవహరించనుండగా.. యశస్వీ ఇన్నింగ్స్ ఆరంభించే అవకాశముంది. కీలకమైన క్వార్టర్ ఫైనల్ కోసం సోమవారం సెలెక్టర్లు ప్రకటించిన 16 మంది స్క్వాడ్‌లో ఖాన్ బ్రదర్స్ కూడా చోటు దక్కించుకున్నారు.

దేశవాళీ క్రికెట్‌లో వరల్డ్‌కప్‌తో సమానమైన రంజీ ట్రోఫీని రికార్డు స్థాయిలో 42 సార్లు టైటిల్ గెలుపొందిన ముంబై ఈసారి కూడా గట్టి పోటీనిస్తోంది. క్వార్టర్ ఫైనల్లో ఫిబ్రవరి 6న కర్నాటకతో తలపడనుంది. ఈ మ్యాచ్‌కోసమని యశస్వీ జైస్వాల్, శార్దూల్ ఠాకూర్‌లను స్క్వాడ్‌లోకి తీసుకున్నారు.

ముంబై స్క్వాడ్ : శార్దూల్ ఠాకూర్(కెప్టెన్), యశస్వీ జైస్వాల్, ముషీర్ ఖాన్, అఖిల్ హెర్వాడ్కర్, సిద్దేశ్ లాడ్, సర్ఫరాజ్ ఖాన్, అకాశ్ ఆనంద్(వికెట్ కీపర్), హార్దిక్ తొమ్రే(వికెట్ కీపర్), సాయిరాజ్ పాటిల్, శామ్స్ ములానీ, తనుష్ కొతియాన్, తుషార్ దేశ్‌పాండే, మొహిత్ అవస్థ్, ఓంకార్ టర్మలే, దివ్యేశ్ సక్సేనా, సుయాన్ష్ షెడ్గే.

గత రెండు మ్యాచ్‌లకు దూరమైన యశస్వీ, గాయంతో ఆడలేకపోయిన శార్దూల్ రాకతో ముంబై మరింత పటిష్టంగా మారనుంది. అంతర్జాతీయ మ్యాచ్‌లు లేనప్పుడు దేశవాళీలో ఆడాలనే బీసీసీఐ నిబంధనల మేరకు టీమిండియా ఆటగాళ్లు పలువురు రంజీ ట్రోఫీలో ఆడుతున్న విషయం తెలిసిందే.



# సినిమా న్యూస్

## అవన్నీ ఫ్రీ పీఆర్ స్టంట్



టాలీవుడ్ సెన్సేషన్ 'సీతారామం' బ్యూటీ మృణాల్ ఠాకూర్ ఈ మధ్య తరచూ వార్తల్లో నిలుస్తుంది. ప్రస్తుతం తను నటిస్తున్న వరుస చిత్రాల్లో ఒకటైన 'దో దీవానే శహర్ మే' ఫిబ్రవరి 20న రిలీజ్ కాబోతుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా తన లవ్ బ్రేకప్‌పై మరోసారి స్పందించింది. 'నేను చాలా ఆగ్రెసీవ్‌గా ఉంటానని తను నాకు బ్రేకప్ చెప్పాడు. అందుకు నేనేమ్ బాధపడలేదు. తన మనస్తత్వమే అంతే అనుకున్నా. అలాగే నేను నటించడం కూడా తనకు ఇష్టం లేదు. మా బ్రేకప్‌కు ఇది కూడా ఒక కారణం. అయినా అలాంటి వాళ్లతో రిలేషన్ కంటిన్యూ చేయడం కూడా కరెక్ట్ కాదు అనిపించింది. ఇక అందుకే విడిపోయాం' అని తెలిపింది.

ఇక ధనుష్‌తో రిలేషన్‌లో ఉన్నట్టు వస్తున్న వార్తలపై స్పందిస్తూ.. 'ధనుష్ నాకు మంచి స్నేహితుడని ఎన్ని సార్లు చెప్పిన కూడా ఇలాంటి రూమర్స్ స్ప్రెడ్ చేస్తూనే ఉంటారు. ఒక్కోసారి నాకు చాలా నవ్వు వస్తుంది. అవన్నీ ఫ్రీ పీఆర్ స్టంట్' అంటూ తనపై వస్తున్న రూమర్స్‌కు చెక్ పెట్టింది. కాగా.. మృణాల్ తెలుగులో 'డెకాయిట్' చిత్రం చేస్తుంది. అడివి శేష్ హీరోగా నటిస్తున్న ఈ మూవీకి షానియల్ డియో దర్శకత్వం వహిస్తున్నాడు. అన్నపూర్ణ స్టూడియోస్ అండ్ సునీల్ నారంగ్ నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ డ్రామా ఉగాది పండుగ స్పెషల్‌గా మార్చి 19న థియేట్రికల్ రిలీజ్ కానుంది.

## రెమ్యునరేషన్ పెంచేసిన వెంకీ మామ

టాలీవుడ్ స్టార్ హీరో వెంకటేష్ గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. ఫ్యామిలీ స్టార్‌గా గుర్తింపు తెచ్చుకున్న ఈ హీరో మంచి విజయాలతో దూసుకుపోతున్నాడు. ఇక గత ఏడాది 'సంక్రాంతికి వస్తున్నాం' మూవీతో భారీ హిట్ అందుకున్న ఆయన రీసెంట్‌గా చిరంజీవి నటించిన 'మన శంకర వరప్రసాద్ గారు' మూవీలో కామియో రోల్ ప్లే చేశారు. ప్రజెంట్ ఆయన త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో 'ఆదర్శ కుటుంబం'అనే సినిమా చేస్తున్నాడు.

అలాగే అనిల్ రావిపూడితో సంక్రాంతికి వస్తున్నాం సీక్వెల్‌తో పాటు దృశ్యం-3 మూవీలో కూడా యాక్ట్ చేస్తున్నాడు. ఇలా వరుస సినిమాలతో బిజీ ఉన్న ఈ హీరో రెమ్యునరేషన్ విషయంలో కూడా స్పీడు పెంచేశాడట. ఇందులో భాగంగా సంక్రాంతికి వస్తున్నాం సినిమా వరకు రూ.10 కోట్ల వరకు రెమ్యునరేషన్ గా తీసుకున్న వెంకీ మామ, ప్రస్తుతం చేస్తున్న సినిమాలకు మాత్రం తన రెమ్యునరేషన్‌ని డబుల్ చేశాడట. ఇప్పుడు ఏకంగా రూ.20 కోట్లు రెమ్యునరేషన్‌గా తీసుకుంటున్నాడట. ప్రస్తుతం ఈ న్యూస్ టాలీవుడ్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది.







## నాని-సుజిత్ సినిమా షూటింగ్ రిలీజ్ డేట్ అప్డేట్..!

నాచురల్ స్టార్ నాని ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు. ఇందులో భాగంగా ఆయన ప్రజెంట్ నటిస్తున్న పాన్ ఇండియా మూవీ 'ది ప్యారడైజ్' కోసం అభిమానులు ఎగ్జైటెడ్ గా ఎదురు చూస్తున్నారు. ఇక సినిమా తర్వాత నాని హీరోగా యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు సుజిత్ తో సాలిడ్ ప్రాజెక్ట్ చేస్తున్న సంగతి తెలిసిందే. అనౌన్స్మెంట్ తోనే మంచి బజ్ అందుకున్న ఈ సినిమా షూటింగ్ అండ్ రిలీజ్ డేట్‌కు సంబంధించిన ఓ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది.


నాని-సుజిత్ కాంబోలో వస్తున్న ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ జూన్ నుంచి స్టార్ట్ కానున్నట్లు తెలుస్తోంది. అలాగే ఈ సినిమాను 2027లో రిలీజ్ చేయడానికి సిద్ధం చేయనున్నారట. అప్పటిలోపు షూటింగ్ కూడా కంప్లీట్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారట. ఇక ఇందులో హీరోయిన్ పూజా హెగ్డే కథానాయికగా కనిపించనున్నట్లు టాక్. మరి దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రావాల్సి ఉంది.

## రోషన్-శైలేష్ కొలను మూవీలో ఆ క్రేజీ బ్యూటీ ఫిక్స్..?

స్టార్ హీరో శ్రీకాంత్ తనయుడు రోషన్ మేక గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. రీసెంట్‌గా 'ఛాంపియన్' మూవీతో మంచి హిట్ తన ఖాతాలో వేసుకున్న ఈ యంగ్ హీరోకు ప్రస్తుతం వరుస అవకాశాలు తలుపు తడుతున్నాయి. ఇందులో భాగంగా ఆయన హిట్ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వంలో లవ్ ఎంటర్‌టైనర్ మూవీ చేయనున్నాడు.

ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ పై సూర్య దేవర నాగవంశీ నిర్మిస్తుండగా.. అబ్దుల్ వాహాబ్ సంగీతం అందిస్తున్నాడు. మార్చి నుంచి షూటింగ్ స్టార్ట్ కానున్న ఈ సినిమాలో హీరోయిన్‌గా ఓ క్రేజీ బ్యూటీ ఫిక్స్ అయినట్లు సమాచారం. కన్నప్ప మూవీతో మంచి క్రేజ్ తెచ్చుకున్న ప్రీతి ముకుందన్ ఈ సినిమాలో హీరోయిన్‌గా ఫిక్స్ అయినట్లు సమాచారం. మరి దీనిపై త్వరలో అఫీషియల్ అనౌన్స్ కూడా రాబోతున్నట్లు సమాచారం.







Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.